
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 15, జులై 2024 | 16 పేజీలు

## సిఎంఆర్ఎఫ్‌లను పంపిణీ చేసిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



2లో...

నల్లగొండ అర్బన్, జులై 14, ప్రభాతవార్త : వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన 43 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సియంఆర్‌యఫ్) పథకం ద్వారా మంజురైన రూ. 11,71,500/- విలువగల చెక్‌లను ఆదివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు.

# జాడలేని సంక్షేమ పథకాలు

- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పంపిణీ ఎప్పుడో...?
- నెలలు గడుస్తున్నా వితంతువులకు అందని ఆసరా
- 15 రోజులకే పింఛన్ మంజూరు చేసిన గత ప్రభుత్వం



2లో..

పెన్‌పహాడ్, 14 జులై, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తరువాత జాడే లేకుండా పోయింది.ఒకపక్క ఎన్నికలకుముందు ప్రతి సంక్షేమ పథకానేన్ని అందిస్తూ వాటితోపాటు ఇంకా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడతామని ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అలసత్వం వహిస్తుందని గ్రామాల్లో ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీల్లో మూడు మాత్రమే అమలు చేసి వాటిల్లో రెండు హామీలు మాత్రం ప్రభుత్వం ఇప్పటికే అందిస్తోంది.

# బడులకు తాళాలు
## బడి బయట విద్యార్థులు



- ఏకోపాధ్యాయులతో కొనసాగుతున్న విద్యాబోధన
- సెలవు పెడితే .. ఇక అంతే సంగతి
- గంపగుత్తగా కొనసాగుతున్న విద్యాభోధన
- గణనీయంగా పడిపోతున్న విద్యార్థుల గణాంకాలు
- చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నతాధికారులు

2లో...

భువనగిరి, ప్రభాతవార్త : ప్రభుత్వం ఒక వైపు ప్రైవేటు పాఠశాలలకు ధీటైన విద్యాభోధన జరుగుతుందనే భరోసా కల్పించాలని నూతన ఒరవడికి శ్రీకారం చుడితే ఇటీవల జరిగిన పదోన్నతులు, బదిలీలు విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో అనేక ప్రభుత్వ పాఠశాలలు ఏకోపాధ్యాయుని గంపగుత్త విద్యాబోధనతో పాఠశాలలు కొనసాగుతున్నాయి. గంపగుత్త విద్యాభోదనతో విసిగివేసారుతున్న విద్యార్థులు తాము పాఠశాలలకు వెళ్లబోమంటూ విద్యార్థులు మొండి కేస్తుండడంతో గత్యంతరం లేక విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుసప్పు చేసి ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు అడ్మిషన్‌లు పొందాల్సిన దుస్థితి జిల్లా పరిధిలోని కొన్ని మండలాల్లో స్పష్టంగా కనపడుతుంది.

# విష జ్వరాలతో పల్లెలు విలవిల

వివరాలు 2లో..

- ప్రతి గ్రామంలో పెట్రేగుతున్న విష జ్వరాలు
- నిర్లక్ష్య వైఖరితో వైద్య సిబ్బంది
- ఆశా వర్కర్ల సర్వే రిపోర్టు ఎక్కడ..?
- అవగాహన కల్పించడంలో వైద్య సిబ్బంది విఫలం
- రక్త పరీక్షల పేరుతో రోగులను పట్టిపీడిస్తున్న రక్త పరీక్ష సెంటర్‌లు
- పేదోడికి అందని ప్రభుత్వ వైద్యం



అనంతగిరి ప్రభాతవార్త: మండలంలో ఏ పల్లెకు వెళ్లినా విష జ్వరాలతో యువకులు, వృద్ధులు మంచానపడ్డవారే కనిపిస్తారు. చాలా గ్రామాల్లో మురుగు ఎక్కడబడితే అక్కడ నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగీ, థైరాయిడ్ లాంటి ప్రాణాంతకమైన జ్వరాలు ప్రబలుతున్నాయి.

## కబ్జా కోరల్లో చెరువు శిఖం



2లో...

- కోట్ల రూపాయల విలువైన భూమి ఆక్రమణకు యత్నం
- పట్టించుకోని అధికార గణం

కోదాడ ప్రభాతవార్త: ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన పట్టణంలో ఆక్రమణల పర్వం మాత్రం నిర్వారామంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయంగా మారిన పరిస్థితి కోదాడ పట్టణంలో నెలకొంది.

# జాడలేని సంక్షేమ పథకాలు

మొదటి పేజి తరువాయి...

వాటిల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్‌ను అమలు చేస్తున్నా గ్యాస్ పథకం మాత్రం ధరఖాస్తు చేసుకున్నఅందరికీ అందడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 7 నెలలు దాటినప్పటికీ వివాహం చేసుకున్న మహిళల తల్లిండ్రులకు అందించే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం అందకపోవడంతో తమకు ఆ సహాయం ఎప్పుడందుతుందోనని లబ్దిదారులు ఎదురు చూస్తున్నారు. మండలంలో కళ్యాణ లక్ష్మికోసం ధరఖాస్తు చేసుకున్న 125 మందికిగాను 63 చెక్కులు పంపిణికి అందుబాటులో ఉండగా, మరో 62 చెక్కులు ఆర్డీవో ఆఫీస్‌నుంచి రావాల్సి ఉంది. అదేవిదంగా ఆన్‌లన్‌లో మరో 45 ధరఖాస్తులు చేసుకోగా 4 ధరఖాస్తులు రెవెన్యూ అధికారుకుల అందినట్లు సమాచారం. గత ప్రభుత్వం లక్ష 16 రూపాయలను అందిస్తుండగా, దానికి మరో తులం బంగారం చేర్చి అందిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు ఒక్కరికి కూడా ఆ సహాయం అందించకపోవడంతో లబ్దిదారులకు ఎదురు చూపులు తప్పడం లేదు. వందల సంఖ్యలో ధరఖాస్తులు చేసుకున్నవారికి చెక్కులు సిద్ధమైనప్పటికీ స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించాలని గత ప్రభుత్వం నిబంధనలు పెట్టింది. కానీ ఇప్పుడు ఎమ్మెల్యే అందిస్తారా, లేక కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధి ద్వారా అందుతుందా తెలియక లబ్దిదారులు ఎదురు చూస్తున్నారు. ఈ పథకం ఇలా ఉంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం భర్త చనిపోయిన వెంటనే 15 రోజుల్లో భార్యకు ఆసరా పెన్షన్ మంజూరు చేసే విదంగా ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఆ ప్రభుత్వం ఉన్నప్పటి నుండే అంటే గత కొన్ని నెలలుగా వితంతు పెన్షన్లు మంజూరు కాకపోవడంతో లబ్దిదారులకు ఆసరా కోసం నెలలు గడుస్తున్నా నరీక్షణ తప్పడంలేదు. మండలంలో భర్త చనిపోయిన వితంతువులు సుమారు వందమంది ధరఖాస్తులు చేసుకుని ఉన్నారు. వారికి పెన్షన్ ఎప్పుడు వస్తుందోనని ఈ ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందోనని వయసు పైబడిన వితంతువులు ఆసరాకోసం ఎదురు చూస్తున్నారు. ఈ పథకాలు ఇలా ఉంటే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుబీమా పథకాల కోసం అర్హులైన లబ్దిదారులు ఎదురు చూస్తున్నారు. అదేవిదంగా కెసిఆర్ కిట్ పేరుమీద కాన్పు అయిన మహిళలకు అందిస్తున్న లబ్ది కూడా అందకపోవడంతో మహిళలకు నరీక్షణ తప్పడంలేదు. గత ప్రభుత్వం అందించే పంక్షేమ పథకాలే అందకపోతే ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల్లోఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు అవుతాయోనని గ్రామాల్లోని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# బడులకు తాళాలు

మొదటి పేజి తరువాయి...

ఇటీవల జరిగిన బదిలీల్లో జిల్లాలోని గుండాల, రాజాపేట, అడ్డగూడూరు,



మోటకొండూర్, మోత్కూరు, వలిగొండ, ఆత్మకూరు (ఎం) మండలాల పరిధిలో పనిచేసే ఉపాధ్యాయులు పదోన్నతుల్లో అనేకమంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. దీనికి తోడు ఎస్‌జీటీ ఉపాధ్యాయులు సైతం ఇటీవల జరిగిన కౌన్సిలింగ్‌లో ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. జిల్లాలో కొన్ని మండలాల్లో పది మంది, 20 మంది విద్యార్థులు ఉన్నా .. పాఠశాలలో సైతం లేకపోలేదు. దీంతో 20 మంది లోపు విద్యార్థులు ఉంటే ఒక ఉపాధ్యాయుడిని మినహాయించుకుని మిగిలిన బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలంటూ జిల్లా అదికారుల నుంచి క్షేత్రస్థాయిలోని విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు అందాయి. దీంతో అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయుని విద్యాబోదనకే పరిమితం అయిన పాఠశాలలు జిల్లా పరిధిలోని గుండాల, అడ్డగూడూరు, వలిగొండ, ఆత్మకూరు (ఎం) మండలాల్లో అనేకం ఉన్నాయి. దీంతో 1 నుంచి 5వ తరగతి లోపు విద్యాబోధన జరిగే పాఠశాలల్లో ఏకోపాధ్యాయుడే 18 సబ్జెక్టులను ఒకే దగ్గర విద్యార్థులను కూర్చోబెట్టి గంపగుత్త విద్యాభోధన చేస్తుండడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్ళలోక పోతున్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోవడమే కాకుండా పాఠశాలలు మూతపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏకోపాధ్యాయులు పనిచేసే సదరు ఉపాధ్యాయుడు సెలవు పెడితే ఆ పాఠశాలలో తాళాలు తీసే నాథుడే కరువు అవుతున్నాడు. సదరు పాఠశాలలను తెరిపించడానికి పక్క పాఠశాలల నుంచి తాత్కాలికంగా డిప్యూటేషన్‌పై పంపే ప్రయత్నం చేస్తున్నప్పటికి సదరు ఉపాధ్యాయుడు పాఠశాలకు సకాలంలో చేరుకోలేకపోతుండడంతో తాళాలు తీయకపోతుండడంతో ఆరు బయటనే



విద్యార్థులు కూర్చొని నిరీక్షణ చేయాల్సిన దుస్థితి లేకపోలేదు. ఇందుకు నిలువెత్తు నిదర్శనం గుండాల మండలం వస్తాకొండూర్ ప్రాథమిక పాఠశాలలో కండ్లకు కొట్టొచ్చినట్లు కనిపించింది. దీనికి తోడు 6 నుంచం 10వ తరగతి వరకు విద్యాబోధన జరగాలంటే ఒక్కొక్క తరగతికి 7 సబ్జెక్టులతో 36 సబ్జెక్టులు నిత్యం విద్యాబోధన జరగాల్సి ఉంది. ఇటీవల జరిగిన పదోన్నతుల్లో అనేకమంది ఉపాధ్యాయులు బదిలీ కావడంతో ఒక్కరు ఇద్దరూ టీచర్లతోనే విద్యాభోధన నిర్వహించాల్సిన దుస్థితి నెలకొనడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేయడానికి విద్యార్థులు రాలేకపోతున్నారు. గుండాల మండలం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సుమారుగా 40 మంది పైచిలుకు విద్యార్థులు ఉన్నప్పటికి ఇక్కడ పనిచేసే ఒక ఉపాధ్యాయుడు సస్పెన్షన్‌కు గురికాగ మరొక ఉపాధ్యాయుడు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో మండల విద్యాశాఖ పర్యవేక్షణ పనిచేసే టీఆర్‌పీలతో పాఠశాలలను కొనసాగిస్తున్నారు. నూనెగూడెం పాఠశాలలో ఏకోపాధ్యాయుడు ఉండడంతో అక్కడ విద్యాబోధన చేసే విద్యార్థుల సంఖ్య ఇద్దరికి పడిపోయింది. దీనికి కారణం ఇక్కడ పనిచేసే మరొక ఉపాధ్యాయుడు ఓసీఎల్ వెళ్ళడంతో ఈ పాఠశాలలను శాశ్వతంగా మూతపడే ప్రమాదం దాపురించిందని ఆ గ్రామ స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి నెల రోజులు గడిచిపోతున్నా పాఠశాలలో విద్యాబోధన చేసే విద్యార్థులకు తరగతుల వారీగా ఉండాల్సిన ఉపాధ్యాయులు బదిలీ అయిన స్థానంలో కనీసం విద్యావాలంటీర్లతోనైనా విద్యాబోధనను ముందుకు తీసుకుపోతే తప్ప విద్యావ్యవస్థ ముందుకు సాగలేని దుస్థితి కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రభుత్వం ఇటీవల ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పన నిమిత్తం మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల నిదులు వెచ్చించి పనులను వేగవంతం చేస్తున్నా బదిలీల, పదోన్నతుల పర్వంతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా పడిపోవడంతో జిల్లా పరిధిలోని కొన్ని మండలాల్లో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

# కబ్జా కోరల్లో చెరువు శిఖం

మొదటి పేజి తరువాయి...

కోదాడ పట్టణానికి తలమానికంగా ఉన్న పెద్ద చెరువు ఇప్పటికే వందల ఎకరాలు ఆక్రమణకు గత సంవత్సరాలుగా గురైందని ప్రజలు బాధపడుతుంటే నేటికీ ఇంకను చెరువు శికాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం కొద్ది మంది వ్యక్తులు చేయటం బాధాకరం నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కోదాడ పట్టణ సర్వతోముఖాభివృద్ధికి పలు ప్రాజెక్టులు మంజూరై అభివృద్ధి పనులు ప్రారంభిప పడుతున్న సమయంలో భూముల విలువలు పెరగడంతో కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలపై కన్నేసి ఆక్రమించుకునే ప్రయత్నాలను మొదలుపెట్టారు. ఈ క్రమంలో పట్టణంలోని పాత జాతీయ రహదారి వెంబడి ఉన్న చెరువు శిఖం భూమిని మట్టి పోసి చదును చేసి ఆక్రమించుకునేందుకు కొద్ది మంది వ్యక్తులు ప్రయత్నించారు. సుమారు 300 గజాల స్థలాన్ని రాత్రికి రాత్రి మట్టితో పూడ్చి కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. ఇదే ప్రాంతంలో గతంలో ఆక్రమణ ప్రయత్నం జరగడంతో అధికారులు ఆ స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఆ బోరును సైతం తీసివేసి కబ్జాకు ప్రయత్నించడం గమనార్హం. విచిత్రం ఏమిటంటే జాతీయ రహదారి పక్కన జరిగిన కబ్జా ప్రజలందరికీ కనిపిస్తున్నప్పటికీ ఎన్ఎస్‌పి అధికారులకు గానీ, రెవెన్యూ అధికారులకు కానీ కనపడకపోవడం విశేషం. ఇటీవల కాలంలో మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కోదాడ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పట్టణంలో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించినప్పటికీ పట్టణంలోని కబ్జా ప్రయత్నాలను అధికారులు అడ్డుకోకపోవడంపై ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కోదాడ పెద్ద చెరువు ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# సిఎంఆర్ఎఫ్‌లను పంపిణీ చేసిన శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి (సియంఆర్‌యఫ్) పథకం నిరుపేదలకు వరం లాంటిది అన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన చెక్‌లను రిలీజ్‌చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద ప్రజలకు సహాయం చేశారన్నారు. ఈ పథకాన్ని నిర్విరామంగా కొనసాగిస్తూ పేద ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బా అశోక్ సుందర్, వెంకటేశ్వరరావు, గోపాల్ రెడ్డి యాదగిరి, మునాసా వెంకన్న, సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాలతో పల్లెలు విలవిల

మొదటి పేజి తరువాయి...

వైద్య సిబ్బంది గ్రామాల్లో ఫాగింగ్, బ్లీచింగ్ స్ప్రే చేయకపోవడంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. వైద్య సిబ్బంది మాత్రం గ్రామాల్లో విషజ్వరాల బారిన పడుతున్నారు. వైద్య సిబ్బంది మాత్రం గ్రామాల్లో విషజ్వరాలపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో జ్వరపీడితులు అధికమవుతున్నారు. వైద్య సిబ్బంది తూతూ మంత్రంగా గ్రామాలకు వస్తున్నారు. వ్యాధుల బారిన పడినవారికి రక్తపరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఆయా గ్రామాల్లో జ్వరాల బారిన పడిన వారికి కనీసం వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేయడం లేదు. మండల పరిధిలోని 20 గ్రామాలలో విషద్వరాలు ప్రబలుతున్న వైద్య సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో ఉంటున్నట్లు గ్రామాలలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. పలు గ్రామాల్లో విష జ్వరాలతో ప్రజలు అల్లాడిపోతున్నప్పటికీ గ్రామాల్లో ఉంటున్న ఆశా వర్కర్లు సరైనటువంటి సర్వే చేయకపోవడంతో ప్రభుత్వం వైద్య ఆరోగ్యలపై చేసే ఖర్చు వృధాగా పోతుందని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఆశా వర్కర్లు సరైన సర్వే నిర్వహించకపోవడం విధుల్లో నిర్లక్ష్య వైఖరి వలన గ్రామాలలో సరైన అవగాహన లేక సరైన పారిశుధ్యం లేక విష జ్వరాలు ప్రబలుతున్నట్లు ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే వేల రూపాయలు ఖర్చు అవుతున్నట్లు గ్రామాలలోని రోగులు పేర్కొంటున్నారు. జ్వరం పేరుతో ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే రకరకాల రక్త పరీక్షలు చేసి రోగులను పట్టిపీడిస్తున్నారని, దీనిపై మండలంలో రెండు ఆరోగ్య కేంద్రాలు ఉన్నప్పటికీ వైద్యాధికారులు అంటే ముట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు పేర్కొంటున్నారు. గ్రామాలలో పారిశుధ్యం సరిగా లేకపోవడంతో వర్షాలు పడిన ప్రతిసారి మురికి నీరు నిల్వ ఉండడం సరైన పారిశుధ్య పనులు నిర్వహించకపోవడం వలన దోమలు ప్రబలి వాటి ద్వారా విషద్వలాలు ప్రబలుతున్నాయని గ్రామాలలో పారిశుధ్య పూర్తిగా కొరబడిందని చర్చించుకుంటున్నారు. సీజనల్ వ్యాధులపై గ్రామాలలో ఆశా వర్కర్లు నర్సులు ప్రజలకు సరైన అవగాహన కల్పించకపోవడం వలన జ్వరాలు పెరిగాయని సరైన సర్వే నిర్వహించి వైద్య అధికారులకు పూర్తి సమాచారం ఇవ్వడం లేదనేది ఒకపక్క వినిపిస్తున్న వాదన ప్రభుత్వం అన్ని రకాలైన వైద్య సదుపాయాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కల్పిస్తున్నప్పటికీ కోట్ల రూపాయల ఖర్చుతో అన్ని రకాల మందులను సమకూరుస్తున్నప్పటికీ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వలన వృధాగా పోతున్నాయని చర్చించుకుంటున్నారు.

**ఏఎన్‌ఎంలు ఏం చేస్తున్నట్టు?**

జ్వరాల నియంత్రణలో ఏఎన్‌ఎంల పాత్ర కీలకం. వీరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రతీ గ్రామానికి ఒకరు, లేదా రెండు గ్రామాలకు ఒక ఏఎన్‌ఎం ఉంటారు. వీరు గ్రామాల్లో ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడంతో పాటు జ్వర పీడితులను గుర్తించి మందులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ కేవలం అటెండెన్స్ వేసుకుని వెళ్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఎవరికైనా జ్వర లక్షణాలు కనిపిస్తే మందులు ఇవ్వాలి. ఇలా చేసే మొదటి దశలో జ్వరం తగ్గి పీడితుల సంఖ్య తగ్గుముఖం పట్టే అవకాశముంటుంది. కానీ అలా చేయకపోవడంతో జ్వరపీడితులు పెరిగి ఆసుపత్రుల వద్ద రద్దీ కనిపిస్తోంది.

**నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం: డాక్టర్ రంజిత్ రెడ్డి...** జిల్లా ఆసుపత్రిలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లక్షణాలతో వచ్చిన వారికి నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం. ఇటీవల జ్వరం కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆసుపత్రిలో డాక్టర్లతో పాటు అన్ని రకాల ముందుల అందుబాటులో ఉన్నాయి. తల్లిదండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. దోమల వల్లే ఎక్కువగా జ్వరాలు వస్తాయి. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి.

# చిల్పకుంట్ల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మృతి



నూతనకల్,14జులై,ప్రభాతవార్త: మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ పులుసు వెంకన్న మంజుల గౌడ్ ,మాజి గ్రామశాఖ అధ్యక్షుడు ,మాజి రైతు కోఆర్డినేటర్ గత నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు కిందపడగా,చికిత్స నిమిత్తం హైద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామశాఖ మండల కమిటి వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెంకన్న జీవితం గ్రామంలో పార్టీ ఎదుగుదలకు ఎంతగానో దోహదపడిందని,ఆయన పట్టు వదని దీక్షతో రాష్టంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ పథకాలు అందరికీ అందించడంలో తనవంతు కృషి చేశారని, గ్రామ సర్పంచ్ గా గ్రామానికి ఎనలేని సేవలు,గ్రామాభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసి ఊరికే తలమానికమైన ముత్యాలమ్మ గుడిని తన తల్లిదండ్రుల పేరుమీదుగా కుటుంబ సభ్యుల సహకారంతో నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారని అన్నారు.ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తు రాజకీయండా పార్టీ ఎదుగుదలకు పరితపించేవారని,వారి మరణం ఎంతగానో కలిచివేసిందని, వారి మరణం చిల్పకుంట్ల గ్రామానికి,బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. నివాళులర్పించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్,మాజి జెడ్పీటిసి నర్సింగ్ నాయక్,మాజి మార్కెట్ కమిటి డైరెక్టర్ బిక్కి బుచ్చయ్యగౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చూడి లింగారెడ్డి, మండల నాయకులు మహేశ్వరం మల్లిఖార్జున్, గ్రామశాఖ అధ్యక్షులు పులుసు లింగమల్లయ్య,మాజి సర్పంచ్ కొంపెల్లి రామిరెడ్డి, అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బత్తులవిజయ్ కుమార్,ప్రచార కార్యదర్శి రేసు వెంకటేశ్వర్లు,బాణాల సత్య నారాయణ రెడ్డి,కొనతం కృష్ణారెడ్డి,బత్తుల గురవయ్య, బత్తుల వెంకన్న, బత్తుల గాంధీ,బత్తుల హరికృష్ణ,బత్తుల వెంకన్న,బత్తుల శ్రీనాథ్,బత్తుల రామచంద్రు,పంతం కృష్ణయ్య, పులుసు లింగయ్య,జటంగి లింగయ్య,బత్తుల వెంకన్న, పంతం నరసయ్య,బత్తుల బాలమైసయ్య,తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



చౌటుప్పల్, జూలై 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆరోపించారు. మండలంలోని అంకిరెడ్డిగూడెంలో నూతనంగా నిర్మించిన బిజెపి జెండాను ఆయన ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నిరుద్యోగులకు నిరాశ మిగిల్చిందన్నారు. రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ నీరుచల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం కుట్ర పన్నుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు బత్తుల దాములు అనారోగ్యంతో బాదపడుతుండగా అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులు పాలెం వెంకటేశం ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెన్నెం శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, దూడల భిక్షం , బత్తుల జంగయ్యగౌడ్, చినుకని మల్లేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కైరంకొండ అశోక్, పాలకుర్ల జంగయ్య, కాయితి రమేష్, బాతరాజు సత్యం, దంతూరి సత్తయ్య, బచ్చు శ్రీను, రాములు, ఊడుగు వెంకటేవం, మన్నె ప్రతాప్‌రెడ్డి, బోయ సంజీవ, దాసోజు భిక్షమాచారి, పబ్బతి శేఖర్, కడవేరు పాండు, పల్లపు దుర్గయ్య, కృష్ణ, సత్తయ్య, మిర్యాల రవి, లగ్గోని పాండు, దిండు భాస్కర్, వంశీ, శ్రీధర్, శ్రీనివాస్‌రెడ్డి, కాకులారం మల్లారెడ్డి, ముద్దం లింగస్వామి, పర్నె మహేందర్‌రెడ్డి, నల్ల శ్రీను, గంగిరెడ్డి లక్ష్మారెడ్డి, బత్తుల మహేష , లింగారెడ్డి, బొమ్మిరెడ్డి లింగారెడ్డి, నార్సింగ్ మల్లేవం, హరినాథ్, మహేష్, రఘునందన్, వినయ్‌రెడ్డి, వెంకటేశం తదితరులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చౌటుప్పల్, జూలై 14 ప్రభాతవార్త: చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1981-82 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. గత 42 సం.రాల క్రితం నాటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. గత మధుర స్మృతులను నెమరు వేసుకుంటూ రోజంతా ఆనందోత్సవాల మధ్య డగిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు వెంకటయ్య, ఆంజనేయులు, గిరిధర్‌రావులను ఘనంగా సత్కరించారు. బొమ్మకంటి అంజయ్య, మోహన్‌రెడ్డి, కందగట్ల విఠల్, పోలోజు గోవిందాచారి, లింగాల బాలరాజు, నాంపల్లి అంజయ్య, జొర్రీగల ఆంజనేయులు, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, రాములు, భగవంతురెడ్డి, కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశం, జగదీష్, దాచెపల్లి నాగభూషణం, ముటుకుల్లోజు సదానందచారి, వెంకటేశ్వరచారి తదితరులున్నారు.



## ముందస్తు అరెస్టులు

సంస్థాన్‌నారాయణపురం, జూలై 14 ప్రభాతవార్త



లష్కర్‌గూడలో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన దృష్ట్యా ఆదివారం బిఆర్ఎస్‌వై, బిజెవైఎం నాయకులను ముందస్తుగా ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో బిజెవైఎం నాయకులు ఎలిజాల శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథరెడ్డి, రాపర్తి నవనీత్‌గౌడ్, మారసాని సాయి తదితరులును ముందస్తుగా అదుపులోకి తీసుకున్న నాయకులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి సాయంత్రం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.

## నేరాలు-దారుణాలు

## లక్కారంలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆటోను ఢీ కొట్టిన కంటైనర్ లారీ, ఒకరు మృతి

### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు








**చౌటుప్పల్, జూలై 14 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం స్టేజి వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలకు గురయ్యారు. చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపిన ప్రమాద వివరాలు ఇలా ఉన్నాయి. హైద్రాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ఒరిస్సాకు చెందిన ఒడి 02 6049 నెంబర్ గల కంటైనర్ లారీ అదే వైపు సెంట్రింగ్ జాకీరాడ్స్‌తో వెళ్తున్న అశోకా లీలాండ్ మినీ ఆటో ఎపి 37 టిఎ 7788ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో పైన కూర్చున్న మోదుగు ప్రకాష్‌రావు(34) ఖమ్మం జిల్లా తాలాడ మండలం కొడవటిమేట గ్రామానికి చెందన వారు ప్రమాద స్థలిలోనే మృతి చెందాడు. ఇదే ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న శ్రీనివాస్‌రావు(45), విజయ్‌కుమార్(50)లు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## పురుగుల మందు సేవించి రైతు ఆత్మహత్య

భువనగిరి రూరల్,ప్రభాతవార్త: మండల పరిధిలోని వీరవెల్లి గ్రామానికి చెందిన బూత్కూర్ రవీందర్ రెడ్డి వ్యవసాయ బావి దగ్గర ఆదివారం పురుగుల మందు తాగి మృతి చెందినట్లు తెలిసింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ భూమి విషయంలో అన్నా, తమ్ముల మధ్య కొన్ని నెలలుగా జరుగుతున్న పంపకాల పంచాయతీలో భాగంగా తమ్ముడు చంపుతానని బెదిరించడంతో, తల్లి సైతం తమ్ముడికి సహకరిస్తుండడంతో మనస్థాపం చెందిన బూత్కూర్ రవీందర్ రెడ్డి రోజులాగానే



వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి మధ్యాహ్నం వరకు తిరిగి రాకపోవడంతో భార్య ఫోన్ చేయగా భర్త పురుగుల మందు తాగాను చనిపోతున్నానని చెప్పడంతో హుటాహుటిన వెళ్లి ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో చనిపోయినట్లు తెలిపారు. మృతుడి భార్య రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## రక్తదానం కార్యక్రమం

**తిరుమలగిరి ప్రభాతవార్త:** ఎమ్మెల్యే మందుల సామేలు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా మార్కెట్ యార్డులో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు యువజన నాయకులు రక్తాన్ని దానం చేశారు. ఈ కార్య



క్రమంలో కందుకూరు అంబేద్కర్, బాకీ సజ్జన్, బత్తుల శ్రీను, కందుకూరి లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



# రహదారిపై ప్రమాదకరంగా గుంతలు

నడిగూడెం,జూలై14, ప్రభాతవార్త :
నడిగూడెం నుంచి బరాకత్‌గూడెం వెళ్లే రహదారిపై పలు చోట్ల గుంతలు ప్రమాదకరంగా తయారయ్యాయి. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నడిగూడెం గ్రామపంచాయతీ వద్ద ప్రధాన రహదారిపై నాలుగైదు గుంతలు పడ్డాయి. వర్షపు నీరు గుంతల్లో నిల్వ ఉండడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లో వాహనాలు గుద్దుకుంటున్నాయి. ద్విచక్రవాహన చోదకులు కింద పడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధాన రహదారి కావడంతో నిత్యం ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తున్నాయి. ఈ క్రమంలో రహదారిపై గుంతలు ప్రాణాంతకంగా మారాయి. అదేవిధంగా కృష్ణానగర్ సమీపంలో ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంటలు వాహనచోదకులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో తెలియని వారు దగ్గరకు వచ్చేంతవరకు కనిపించడం లేదు. దీంతో వాహనాలను అదుపు చేయలేక గుంతల్లో గుద్దుకుంటున్నారు. మరమ్మత్తులు జరిపించాలని



అధికారులకు పలుసార్లు విన్నవించినప్పటికి తాత్కాలిక మరమ్మత్తులు జరిపి చేతులు దులుపుకోవడంతో తిరిగి యధాస్థితికి చేరుకుంటున్నాయి. నడిగూడెం నుంచి బరాకత్‌గూడెం నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అధికారులు స్పందించి గుంతల మరమ్మత్తులు జరిపించాలని వాహన చోదకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

## తెల్లబెల్లిలో ఉచిత వైద్యశిభిరం

నడిగూడెం,జూలై14, ప్రభాతవార్త :



మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలు తుండడంతో వైద్యసిబ్బంది స్పందించారు. ఆదివారం గ్రామంలో ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. గ్రామంలో నీరు ఉన్న ప్రదేశాలను గుర్తించి నీటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమలు మురుగు కాలువలలో చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయిల్ బాక్స్ ద్వారా ప్రత్యేక పిచికారి చేసి దోమల పెరుగుదల నివారణను అరికట్టాలన్నారు. నీరు నిల్వ ఉంటే మలేరియా, డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎంపీడీవో సయ్యద్ఇమామ్ మాట్లాడుతూ .. గ్రామంలో యాంటిలార్వా, స్ప్రేయింగ్ యాక్టివిటీ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మురుగుకాలువలు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది మంగ, రాధ, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాడువాయిని కోదాడ ఆర్డిఓ ఆకస్మిక తనిఖీ

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో విష జ్వరాలు ద్వారా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయమై జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఏర్పాటు చేసిన వైద్య ప్రత్యేక శిబిరాన్ని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అక్కడ ఉన్న సిబ్బంది తోటి అదే విధంగా గ్రామస్తుల తోటి క్యాంపు నిర్వహణ చికిత్స విషయంలో సూచనలు చేశారు. రేపటి నుంచి స్కూలు ఉన్నందున గోపాలమిత్ర భవనానికి షిఫ్ట్ చేయుటకు డాక్టర్‌కి ఎంపీటీసీకి ఆదేశించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతిరోజు గ్రామాన్ని శుభ్రపరచాల్సి నదిగా సిబ్బందికి తెలిపారు. గ్రామస్తులు తమ తమ ఇండ్లను ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ సీజన్‌లో దోమలు ఈగలు వ్యాప్తి చెందుతాయని, ఎప్పటికప్పుడు నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, మంచి నీటిని వేడి చేసుకుని తాగాలని పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, ఎంపీఓ భూపాల్ రెడ్డి, రేపాల డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ వైష్ణవి, ఏఎన్ ఎం సుచరిత, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, కార్యదర్శి ఏ.సతీష్, ఆశాలు మయూరి, కళావతి, పంచాయతీ సిబ్బంది శంకర్ పాల్గొన్నారు.

## బిషప్ సుదర్శనంకు ఘన సన్మానం

మునగాల ప్రభాతవార్త:
కోదాడ పట్టణంలో నిర్వహించిన కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సమావేశంలో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బిషప్ డాక్టర్ జె.సుదర్శనంను మునగాలలోని పెనుయేలు వర్షిప్ సెంటర్ సంఘం ఆదివారం పెనుయేలు వర్షిప్ సెంటర్ చర్చిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ జె.సుదర్శనం మాట్లాడుతూ.. కోదాడ నియోజకవర్గంలోని క్రైస్తవులకు ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలను అందజేయడానికి తప్పకుండా కృషి చేస్తామని తెలిపారు. అంతేకాక ఎవరైనా బీసీసీ సర్టిఫికెట్ పొందడానికి సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే తప్పకుండా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆ విషయంలో సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి తప్పకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తనకు ప్రత్యేక సన్మానం



చేసిన మునగాల పెనుయేలు వర్షిప్ సెంటర్ సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.రాజు, పి.కరుణ, జె.మార్తమ్మ, ఎల్.పూలమ్మ, కె.ఉపేందర్, కత్తి శ్రీను, ఎస్.వాణి, తబిత, తిరుమల, సంతోషమ్మ, పి.కరుణాకర్, ఎల్.అంజలి, ఎల్.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తాడువాయిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ఆదివారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రైవేట్ ఎంగేజ్ లేబర్‌తో గ్రామంలో మురికి కాలువలు తీయుట దోమల మందు పిచికారి చేయుట రోడ్లపై పశువులు కట్టేయుచున్న వారికి నోటీసులు పెంట దిబ్బలు రోడ్లకు అడ్డంగా పోయిచున్న వారికి నోటీసులు జారీ చేసి జెసిబి ఏర్పాటు చేసి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. రోడ్లపైకి నీరు విడిచి పెట్టుచున్న వారికి నోటీసులు జారీ చేయుట ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని అవగాహన కల్పించనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భూపాల్ రెడ్డి, కార్యదర్శులు సతీష్, వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు బుచ్చమ్మ, లింగయ్య, శ్రీనివాస్ తదితరులు



## గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

నడిగూడెం,జూలై14, ప్రభాతవార్త :
వర్షాలు కురుస్తుండడంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మండల ప్రత్యేకాధికారి ఆదేశాలు జారీ చేయడంతో గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. రహదారులపై ఏర్పడ్డ గుంతల్లో నీరు లేకుండా దోమల వాలకుండా చూస్తున్నారు. నడిగూడెం, బృందావనపురం, సిరిపురం, వల్లాపురం, రత్నవరం, రామాపురం, తదితర గ్రామాలలో దోమల నివారణ మందులను పిచికారి చేస్తున్నారు. మురుగు కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. గ్రామాల్లో జ్వరాల భారిన పడిన వారిని గుర్తిస్తున్నారు. త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామాల్లో వైద్యశిబిరాలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుండడంతో మండలంలోని అధికారులు అలెర్ట్ అయ్యారు. రెండు రోజులుగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

నడిగూడెం,జూలై14, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెంలో శ్రీకోదండ రామస్వామి దేవస్థాన కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి ఆదివారం విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన ఇమ్మడి అనంతలక్ష్మయ్య, ఆయన కుమారుడు శ్రీనివాస్ జ్ఞాపకార్థం అనంతలక్ష్మయ్య ధర్మపత్ని అనసూయమ్మ రూ.30,116లు విరాళం ప్రకటించారని ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి వెంకన్న, నర్సింహారావు తెలిపారు. కళ్యాణ మండప నిర్మాణం జరుగుతున్నందున దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందించాలని వారు కోరారు. సాధ్యమైనంత తొందరలో కళ్యాణ మండప నిర్మాణ పనులు పూర్తి గావించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది... పాశం రామ్‌రెడ్డి

*నల్లగొండ అర్బన్, జులై 14, ప్రభాతవార్త :*

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి అన్నారు. గత దశాబ్దకాలంగా తిప్పర్తి మండలంలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి పదోన్నతులు బదిలీపై వెళ్లిన 130 మంది టీచర్లకు నల్లగొండ పట్టణంలోని వల్లపు రెడ్డి కోటిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యాక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు ఇక్కడి ఐక్య ఉపాధ్యాయ సంఘాల కృషి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని కొనియాడారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరకు, పాఠశాలలో బలోపేతం కొరకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. పాఠశాలలో స్కావెంజర్ల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. మండల ఉపాధ్యాయ ఐక్య కార్యచరణ సమితి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో పాశం రామ్‌రెడ్డిని శాలువా గజమాల జ్ఞాపికతో ఘనంగా సన్మానం చేశారు. రాజుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సుశీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మండల విద్యాధికారి కత్తుల అరుంధతి, ప్రధానోపాధ్యాయులు సుశీల, అరుణ, వెంకటమ్మ, నలపరాజు



యాదగిరి, జయరాములు, యోగేంద్రనాథ్, కత్తుల రవీందర్, పిఆర్టియు మండల అధ్యక్షుడు నామిరెడ్డి మహేందర్‌రెడ్డి, మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి గులాం రబ్బాని, టిపిఆర్‌టియు మండల అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, నాగభూష చారి, కుక్కల రమణ, శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, లింగమల్లు, కొడదల శంకర్, మండల కాంగ్రెస్ నాయకులు ముత్తినేని శ్యాంసుందర్, మాజీ సర్పంచులు జాకటి మోష, రొట్టెల రమేష్, నాయకులు నలపరాజు శ్రీనివాస్, ఉయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### టిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు ముదిగొండ రామదాసు



**దేవరకొండ, జులై 14, ప్రభాతవార్త:** నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, పెన్నులు, నోట్ బుక్కులు, టైలు, బెల్టులు, విక్రయిస్తూ బయటి మార్కెట్ ధర కన్నా అధికంగా వసూలు చేస్తుండ డంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ జిల్లా అధ్యక్షులు ముదిగొండ రామదాసు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో పాఠశాలలో ఒక్కో కంపెనీ పాఠ్యపుస్తకాలు వినియోగిస్తున్నారని తెలిపారు. అవసరానికి మించి కొనుగోలు చేయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం, విద్యార్థులపై పుస్తకాల భారం మోపుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే అధిక ఫీజులు నియంత్రించాలని ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

# ప్రజల సమస్యల్ని పరిష్కరించాలి నెల్లికంటి సత్యం

*నల్లగొండ అర్బన్, జులై 14, ప్రభాతవార్త :*




రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ప్రజల ఆశలని వమ్ము చేయకుండా పరిపాలన సాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం పట్టణంలోని సిపిఐ నల్గొండ నియోజకవర్గ సమావేశం మగ్గంభవన్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నెల్లింకంటి సత్యం మాట్లాడుతూ కెసిఆర్ నిరంకుశ వైఖరికి ఫ్యూడల్ పాలన వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని, ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందన్నారు. పట్టణ ప్రాంతాలలో నిరుపేదల ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేదలకు వైద్యము అందని ద్రాక్షగా మారిపోయిందని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజల రక్తాన్ని పిలిచి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతి పేదవానికి కార్పోరేట్ వైద్యం అందించాని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సక్రమంగా పనిచేయని డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి పోరాటమే సరైన మార్గమని జిల్లా కార్యదర్శి సత్యం అన్నారు. ఈ సమావేశానికి కెఎస్‌రెడ్డి అధ్యక్షత వహించి, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి, లెనిన్, జోగు సత్యనారాయణ, పండరి మదర్, రామకోటి, సుజాత, కౌసల్య, జ్యోతి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన యాగ సహిత రుద్రయాగం

*నార్కట్‌పల్లి, జులై 14 ప్రభాతవార్త*

ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి క్షేత్రంలో గల శ్రీహరిహర వేదస్మార్త పాంచరాత్ర ఆగమ పాఠశాల ప్రిన్సిపల్ చేబియ్యం రాఘవ శర్మ ఆధ్వర్యంలో, కృష్ణఘనపాఠి బ్రహ్మత్వంలో ఈ నెల 15 నుండి 21 వరకు శ్రీకృష్ణ యజుర్వేద క్రమ స్వస్తి పూర్వక సంపూర్ణ వేద పారాయణం, ఋగ్వేద పారాయణం సప్తామ దీక్ష , సుదర్శన యాగ సహిత రుద్రయాగం అత్యంత వైభవంగా జరుపనున్నారు.కార్యక్రమాలలో భాగంగా ప్రతి రోజు వివిధ హోమములు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరిదేవి దంపతులు , ఆలయ ఇంచార్జ్ మేనేజర్ నాగిరెడ్డి తెలిపారు.ఈ నెల 21న సుదర్శన యాగం, పూర్ణాహుతి, రుద్రయాగం నిర్వహించనున్నారు.ప్రతి రోజు నిర్వహించే పూజాది హోమ కార్యక్రమాలలో పాల్గొనదలచిన భక్తులు మరిన్ని వివరాలకు దేవాలయ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి మందుల సామేలు

## : ఎమ్మెల్యే వేముల వీరేశం

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి ఎమ్మెల్యే మందుల సామేలు అని నకిరేకల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం తిరుమలగిరి మార్కెట్ యార్డులో నిర్వహించిన మందుల సామేలు జన్మదిన వేడుకల సభలో ఆయన మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు తెలంగాణ ఉద్యమంలో పాటుపడిన వ్యక్తిగా గుర్తించి 51 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించారని చెప్పారు. ఆనాడు వయోజనుల కోసం రాత్రి బడులలో అక్షరాలు నేర్పిన వ్యక్తిగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలిసిన వ్యక్తిగా వాటిని పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తారని చెప్పారు. ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న వ్యక్తి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారున్ని గుర్తించి ప్రజలకు సేవ చేయడానికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సామేలుకు అండగా నిలబడి మరింత బలాన్ని చేకూర్చి ప్రపజల సమస్యలను పరిష్కరించడానికి సహకరించాలని కోరారు. ఓడిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, నోరు అదుపులో పెట్టుకోవాలని చెప్పారు.

### -ప్రజలకు నిరంతరం సేవ చేస్తా: మందుల సామేలు

ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు పోతున్నానని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సేవ చేయడానికి మంచి అవకాశం కల్పించిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మందుల సామేలును కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సామేలు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్ పూలే విగ్రహాలకు ఎమ్మెల్యే మందుల సమయంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామేలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించి కాంగ్రెస్ రోడ్డు నుంచి మార్కెట్ వరకు డప్పులు, నృత్యాలు, లంబాడి డాన్సులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మిర్యాలగూడ ఎమ్మెల్యే కేఎల్ఆర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.నరేష్, పాటల రచయిత జయరాజు, విమలక్క, ఏపూరి సోమన్న గిద్దె రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

### -అంతా ముందుండి నడిపిన జనార్ధన్

తిరుమలగిరి మార్కెట్ యార్డులో ఆదివారం నిర్వహించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని కానంరగెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జానర్ధన్, మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్ కలిసి సభ విజయంతం చేయడానికి కృషి చేశారు. సభ నిర్వమణకు ఏర్పాట్లు, హైదరాబాదు నుండి తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాకు వచ్చిన ఎమ్మెల్యే సామేలుకు డప్పు నృత్యాలు, గిరిజనుల సాంప్రదాయ నృత్యాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. భారీ క్రెన్‌తో గజమాలను ఎమ్మెల్యేకు అలంకరించారు. తెలంగాణ చౌరస్తాలోని అంబేద్కర్, పూలే విగ్రహాలకు సామేలు పూలమాలలు వేశారు. మహిళా డప్పుల నృత్యాలు గిరిజనుల ఆటపాటలతో తెలంగాణ చౌరస్తా నుండి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సభ ప్రాంగణం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. డప్పు కళాకారుల, గిరిజనుల నృత్యాలు, ర్యాలీ, సభ సజావు సాగడానికి కృషి చేశారు. సభ ఘనంగా జరిగింది. జన్మదిన వేడుకల సభకు వచ్చిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ఏలంటి లోటుపాటులు లేకుండా భోజన వసతులు వీరు సమకూర్చడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంతృప్తి వ్యక్తం చేశారు.







# ఆరోగ్యం విషయంలో అవగాహన అనివార్యం

**- లయన్స్ గవర్నర్ వెంకట్‌రెడ్డి**




*జనగామ టౌన్, జూలై 14 ప్రభాతవార్త :* ఆరోగ్యం విషయంలో ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండడం అనివార్యం అని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ వెంకట్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో ఆదివారం లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో సీనియర్ క్లబ్ అధ్యక్షుడు వై.సంజీవరెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ రోడ్డులోగల ఏకశిల పబ్లిక్‌స్కూల్‌లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య ఆరోగ్య పరీక్షా శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా గవర్నర్ మాట్లాడుతూ జనగామ ప్రాంత లయన్స్‌క్లబ్‌ల సేవా నిరతిని అభినందిస్తూ కొనియాడారు. అనంతరం ఉచిత మెగా వైద్యశిబిరంలో సాధారణ పరీక్షలతోపాటు ఎముకలు, కీళ్లు, కిడ్నీ, ఊపిరితిత్తులు, నరాలు, చిన్నపిల్లల వ్యాధులు, స్త్రీల సంబంధిత వ్యాధులు, గుండెజబ్బులు, నేత్ర సంబంధిత వ్యాధులకు సంబంధించిన ప్రత్యేక వైద్యనిపుణులు 570మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందచేశారు. కార్యక్రమానికి హాజరైన జనగామ జిల్లా ప్రైవేటు ఆస్పత్రి అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ శిబిరంలో పాల్గొని సేవలు అందించిన యువ వైద్యులను అభినందించారు. పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు మాట్లాడుతూ చాలా రోజుల తరువాత నిర్వహించిన శిబిరంలో పలురకాల వైద్యనిపుణులు పాల్గొని సేవలు అందించడం, వారే స్వయంగా మందులు తేవడం లయన్స్‌క్లబ్‌ల స్ఫూర్తి అని, గతంలో కూడా ఐఎంఏ, రెడ్‌క్రాస్ సంస్థలతో కలిసి పనిచేశామని గుర్తుచేశారు. ఐఎంఏ జనగామ అధ్యక్షుడు డా.ఎ.శ్రీనివాస్, కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి మాట్లాడుతూ ఆరోగ్యంపట్ల అవగాహన కలిగి ఉండడం గురించి వివరించారు. శిబిరంలో వైద్యసహకారం అందించిన వారిలో డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి, డా.జె.బాలాజీ, డా.వి.కోటిరెడ్డి, డా.డి. లింగమూర్తి, డా.పి. నాగేశ్వర్ రావు, డా.కె.రంజిత్‌కుమార్, డా.యు. ప్రవీణ్‌కుమార్, డా.ప్రీతి దయాల్, డా.డి.స్వప్న, డా.యు.లక్ష్మీ, డా.సిహెచ్.కనకరాజు, డా.రంగుకార్తిక్, డా.పి.కృష్ణచైతన్య, డా.ఎ.శివకుమార్, డా.డి.శివశంకర్, డా.సంతోషి నేరెళ్ల, డా.చందా కావ్య ఉన్నారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్‌లు చందుపట్ల రవీందర్‌రెడ్డి, కలువల భాస్కర్‌రెడ్డి, శిబిరం కోఆర్డినేటర్‌లు కదిరే రాజశేఖర్‌రెడ్డి, కృష్ణజీవన్ బజాజ్, శ్రీరాంశ్రీనివాస్, పబ్బా చంద్రశేఖర్, జోన్‌చైర్మన్‌లు పజ్జూరి జయహరి, శ్రీభాష్యాం రఘు పాల్గొనగా, లయన్స్‌క్లబ్‌ల అధ్యక్షులు సంజీవరెడ్డి, నాగేశ్వర్‌రావు, గాదె నర్సింహులు, నల్ల యాదగిరి, శివశంకర్‌రావు, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

*జనగామ టౌన్, జూలై 14 ప్రభాతవార్త :*



510 జీవోలో నాలుగువేల మంది ఉద్యోగులకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని జాతీయ ఆరోగ్యమిషన్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్‌ఖన్నా తెలిపారు. జనగామలోని సీపీఐ కార్యాలయంలో జాతీయ ఆరోగ్యమిషన్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఆల్‌క్యాడర్స్ సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జాతీయ ఆరోగ్యమిషన్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్‌ఖన్నా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 510జీవోలో నాలుగు వేల మంది ఉద్యోగులకు అన్యాయం జరిగిందని, అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయంచేస్తానని తెలిపారు. అనంతరం జాతీయ ఆరోగ్యమిషన్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్‌ఖన్నాను ఉద్యోగులు అందరూ కలిసి ఘనంగా శాలువాలతో సన్మానించారు.

**- ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలి..: ఏఐటీయుసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు**

జాతీయ ఆరోగ్యమిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులందరిని ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు డిమాండ్ చేశారు. వారికి కనీస వేతనాలు అందించాలని, అలాగే ప్రజలకు నిత్యం వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి వారి పిల్లలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందేలా ప్రభుత్వం చూడాలని అన్నారు. కార్యక్రమంలో సాంబయ్య, సిహెచ్.నిర్మల, సిహెచ్.రజని, లిఖిత, డా.భార్గవి, మరిపెల్లి కవిత, రజని సౌజన్య, మల్లేశం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**- జాతీయ ఆరోగ్యమిషన్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ నూతన కమిటీ..:**

నూతన కమిటీ జిల్లా అధ్యక్షురాలుగా జ్యోతి, కార్యదర్శిగా గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి.లిఖితరాణి, వైస్ ప్రెసిడెంట్‌గా భాస్కర్, కోశాధికారిగా మల్లేశం, జాయింట్‌సెక్రటరీగా తిరుచు రజని, ఈసీ మెంబర్‌గా సిహెచ్.అంజయ్య, చీఫ్ అడ్వయిజర్‌గా పి.సౌజన్య, ఈసీ మెంబర్‌లుగా డాక్టర్ భార్గవి, కొండలత, అంజయ్య, లక్ష్మీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ముదిరాజ్‌లకు అభయహస్తం హామీలు అమలుపరచాలి

*జనగామ కలెక్టరేట్, జూలై 14 ప్రభాతవార్త :*



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు అభయహస్తం హామీలు అమలు పరచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15నుంచి 20వ తేదీ వరకు మండల రెవెన్యూ అధికారుల ద్వారా సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రాలు అందించాలి అనే కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆదివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు విడుదల చేశారు. ఈసందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా నరపధాన కార్యదర్శి కట్ల సదానందం, జిల్లా నాయకులు డాక్టర్ కల్నల్ భిక్షపతి పాల్గొని ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏకు మార్చాలని, ఈ జీవోను వెంటనే అమలు చేయాలని, అదేవిధంగా ముదిరాజ్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి వేయికోట్ల నిధులు మంజూరు చేయాలని, చెరువులు కుంటలపై ముదిరాజ్‌లకు హక్కులు కల్పించి చట్టం చేయాలని, మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాలు 75శాతం సబ్సిడీతో మంజూరు చేయుటకు వేయికోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్‌ఘన్‌పూర్‌లో లైబ్రరీ ఏర్పాటుచేయాలని వినతి



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* స్టేషన్‌ఘన్ పూర్ మండల కేంద్రంలో ఇప్పటివరకు లైబ్రరీ లేదని అందుకు కొత్తగా లైబ్రరీని ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా.రియాజ కు వినతిపత్రం అందించినట్లు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు తెలిపారు. ఆదివారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రియాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేయడంతోపాటు స్టేషన్‌ఘన్‌పూర్ మండలకేంద్రంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలని తెలిపి వినతిపత్రం అందించినట్లు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు సింగపురం వెంకటయ్య, మండల కిసాన్‌సెల్ అధ్యక్షుడు ఐలపాక భూషణ్, డాక్టర్ తాటికాయల శరత్ తెలియచేశారు.

## డాక్టరేట్ అందుకున్న మిత్రుడికి ఘనసన్మానం

*తరిగొప్పుల, జూలై 14 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన బానోతు అనిల్‌కుమార్ జర్నలిజంలో 17సంవత్సరాల పాటు సేవలు అందించి అతిచిన్న వయసులోనే పత్రిక స్థాపించి చేసునతన్న సేవలను గుర్తించిన మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ న్యూఢిల్లీలోని నీలిమ చౌక్, అజస్మ ప్లాజాలో శనివారం ఏర్పాటు చేసిన స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్రం నుంచి బానోత్ అనిల్‌కుమార్‌కు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేశారు. ఈసందర్భంగా డాక్టరేట్ అవార్డును అందుకున్న అనిల్‌కుమార్‌ను తన మిత్రులు ఘనంగా సన్మానించి తమ బ్యాచ్‌లో నుంచి అవార్డు పొందడం తరిగొప్పుల మండలానికే గర్వకరాణం అని, భవిష్యత్‌లో మరెన్నో అవార్డులు పొంది మంచిస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిలువేరు సతీష్, గాలి శ్రీనివాస్, ఖాతా విజయ్, బిచ్చ, మేర్గోజు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సీఎస్‌సి నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక

*పాలకుర్తి, జూలై 14 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రం జనగామ జిల్లా కామన్ సర్వీస్ సెంటర్ సీఎస్‌సీ, వీఎల్ఈ ల కమిటీ గౌరవ అధ్యక్షులుగా మాసంపల్లి నాగయ్య,సహాయ కార్యదర్శిగా రాపోలు లక్ష్మయ్య ఎన్నికయ్యారు. జిల్లాకేంద్రంలోని కామన్ సర్వీస్ సెంటర్ జిల్లా కార్యాలయంలో వీఎల్ఇల సమావేశం జిల్లా కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీలో మండల నుంచి ఎన్నికైన మాసంపల్లి నాగయ్య, రాపోలు లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా కమిటీ తమకు ఇచ్చిన బాధ్యతనలు సీఎస్‌సీ, వీఎల్ఇల సంక్షేమం కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన కోడూరు

*బచ్చన్నపేట, జూలై 14 ప్రభాతవార్త :*



మండలంలోని కొన్నె గ్రామంలో ద్యాగరి యాదగిరి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సాయంను కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు. ఈసందర్భంగా కడునిరుపేద కుటుంబంలో పుట్టి ఎవరూలేని ప్రతీ పేదింటి వారికి సాయం చేస్తున్న కోడూరు శివకుమార్‌గౌడ్‌ను గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో ఉప్పరి రఘుపతి, ఉప్పరి యాదగిరి, చెవిటి రామయ్య, తాడిచెట్టు భాస్కర్, గోనగల్ల మాతయ్య, గోనగాళ్ల జగతి,ఉప్పరి సత్తయ్య, నాలుగు గాళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప హరిత హోటల్ వద్ద పర్యాటకులకు పొంచి ఉన్న ప్రమాదం

**విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కంచె**
**ఏర్పాటు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం**
**కంచె కోసం తెచ్చిన జాలీలు మాయం ?**
**ట్రాన్స్‌ఫార్మర్ ప్రక్కనే పిల్లల అటస్థలం**

*వెంకటాపూర్, జూలై 14, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట సమీపంలో గల రామప్ప హరిత హోటల్ వద్ద పర్యాటకులకు ప్రమాదం పొంచి ఉంది. హరిత హోటల్ వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కంచె లేకపోవడంతో అక్కడికి వచ్చే పర్యాటకులు ప్రమాదం బారిన పడే ప్రమాదం ఉంది. హరిత హోటల్‌కు వచ్చే పిల్లలు ఆటలాడుకోవడానికి ఊయల, జారుడు బల్ల, రంగుల రాట్నం తదితర ఆట వస్తువులతో ఆటస్థలం ఏర్పాటు చేశారు. ఆటస్థలానికి ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కనీస రక్షణ చర్యలు చేపట్టాల్సిన విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు పర్యాటకులు నుండి వినిపిస్తున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు రక్షణ కంచె ఏర్పాటు చేసేందుకు జాలీలు తీసుకు వచ్చి ఏదాది కాలం కావస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఇనుప జాలీలు హరిత హోటల్ ప్రక్కన వేయడంతో ఎండకు ఎండి వానకు తడిచి తుప్పు పట్టిపోతుండేవి. అయితే ఇన్ని రోజులు అక్కడే ఉన్న ఇనుప కంచె జాలీలు మాయమయ్యాయి. అవి




అక్కడ నిరుపయోగంగా ఉండటంతో డీ ఫ్లోరైడ్ ప్లాంట్ వారు వాటిని తీసుకెళ్లి వినియోగించుకుంటున్నట్లు సమాచారం. నిత్యం పర్యాటకులు రామప్ప దేవాయానికి శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి వస్తారు. అందులో భాగంగానే దేవాలయం దర్శనం తర్వాత రామప్ప హరిత హోటల్ వద్దకు వచ్చి భోజనం, టీ, టిఫిన్‌లు చేస్తారు. వివిధ రాష్ట్రాల నుండే కాక దేశ విదేశాల నుండి రామప్ప దేవాలయాన్ని సందర్శించేందుకు వచ్చి రామప్ప సరస్సు వద్ద ఉన్న కాటేజీలను బుక్ చేసుకొని పిల్లా పాపలతో ఉంటారు. రామప్ప దేవాలయం, రామప్ప సరస్సు, రామప్ప పరిసరాలను చూసి ఆహ్లాదకరంగా ఉంటారు. రామప్ప సరస్సులో బోటింగ్ చేసి ఎంతో సంతోషం పొందుతారు. ఇలాంటి పరిస్థితిలో హరిత హోటల్ వద్ద ఉన్న ఆట స్థలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యులు అని పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# సామాజిక ఉద్యమాలకు కిషన్‌నాయక్ స్ఫూర్తి

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్,జూలై14,ప్రభాతవార్త*

సామాజిక ఉద్యమాలకు గుగులోతు కిషన్‌నాయక్ పోరాటాలు స్ఫూర్తి దాయకమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎబి ఫంక్షన్ హాలులో దళిత గిరిజన ఉపా ధ్యాయ బంధుమిత్రుల సారధ్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్ర మానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ కిషన్‌నాయక్ ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూనే సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సేవా కార్యక్రమాలు చేశారని కొనియాడారు. తన తండ్రి ఆశయ సాధన





కోసం విద్యార్థి దశ నుండే సేవాభావాన్ని అవలంభించుకొని విద్యార్థి నాయకునిగా అనేక పోరాటాలు చేశారన్నారు. అంబేద్కర్, పూలే వంటి మహ నీయుల బాటలో నడుస్తూ వారి ఆశయాల సాధనకై నిత్యం కృషి చేశారని పేర్కొన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన వెంటనే స్పందించి సమస్యపై న్యాయం జరిగే వరకు పోరాటాలు చేసేవారని గుర్తుచేశారు. బలహీన వర్గాలపై జరిగే అత్యాచారాలు, దాడులపై ప్రశ్నించి వారికి అండగా నిలబడే వారన్నారు. తాను ఏ పాఠశాలకు బదిలీపై వెళ్లినా సదరు పాఠశాల అభివృద్ధికై నిరంతరం పాటు పడేవారన్నారు. అనంతరం కిషన్‌నాయక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ప్రొఫెసర్ భద్రునాయక్, బిజెపి నాయకులు యాప సీతయ్య, టిపిఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ నర్సింహా రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు చుంచుశ్రీశైలం, సంక బద్రి నారాయణ, నాయకులు మల్లారెడ్డి, ఇక్బాల్, ఖుషిద్, పీరయ్య, రామ్మూర్తి, హరినాయక్, బీమనాయక్, గుంజె హన్మంతు, బానోత్ రవి కుమార్, బొద లక్ష్మణ్, వీరస్వామి, డాక్టర్ భీంసాగర్, కళ్లం వీరారెడ్డి, మైస నాగయ్య, కుటుంబ సభ్యులు కైకబాయి, విజయ, తారాచంద్, హరిక, వెన్నెల, మోహన్, రవితేజ, అరుంధతి, శారధ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం భక్తులకు తప్పని అవస్థలు

**ఎక్కడ చెత్త అక్కడే అన్న చందంగా జాతర పరిసరాలు**
**జంపన్నవాగు మెట్లపై నల్లాలు లేక ఇక్కట్లు**
**ఎండోమెంట్ అధికారుల నిర్లక్షమే**
**గాలికి వదిలేసిన ములుగు కలెక్టర్ ఆదేశాలు**
**ఆదివారం ఇసుక వేస్తే రాలని జనం**

*మేడారం, జూలై 14, ప్రభాతవార్త:*

భక్తులు కోరిన మొక్కులు తీర్చుకునేందుకు మేడారాన్ని సంద ర్శిస్తుంటారు. దూర ప్రాంతాల నుండి అక్కడికి వచ్చి జాతర పరిసారాలలో ఉంటూ ఉంటారు. ఇక్కడ చెట్ల కింద నీడ కోసం విడిది చేస్తున్నారు. ఇది వరకు వచ్చి వెళ్లిన భక్తులు చెత్తా చెదారాన్ని వదిలి వెళ్తున్నారు.తినగా మిగిలిన వ్యర్థ పదార్థాలను వదిలి వెళుతున్నారు. ఆదివారం సెలవు కావడంతో వేలాదిగా భక్తులు రావడంతో ఇబ్బం దులు పడుతున్నారు.

**కలెక్టర్ ఆదేశించినా పట్టించుకోని అధికారులు :**

జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా చూడాలని ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ అధికారులకుఆదేశించారు. మూడు రోజులు కావొస్తున్నా ఆ చెవితో విని ఈ చెవితో విదిలేశారు. జంపన్నవాగు వద్ద కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఏ ప్రమాతం సమస్యలను చెవిన పెట్టడం లేదు. స్వయాన ములుగు కలెక్టర్ దివాకర్, అధనవు కలెక్టర్ శ్రీజా లు పరిశీలించి చివాట్లు పెట్టారు. నీటిపారుదలశాఖ అధికారులయితే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. భక్తులు స్నానాల వద్ద ఇబ్బందులు పడుతున్నారు. నల్లాలను వాగుకు ఇరువైపులా అటొక నాలుగు, ఇటొక నాలుగు ఏర్పాటు చేస్తే బాగుంటుందని భక్తులు కోరుతున్నారు.

**గద్దెల ప్రాంతం, విడిది గృహాలు శుభ్రంగా ఉంచాలి :**

ప్రతి రోజు మేడారంలో కొలువైన అమ్మవార్లను సందర్శించేందుకు వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఆదివారం లక్షల్లో వస్తున్నారు. గద్దెల ఏరియా, ఐటిడిఏ క్యాంపు కార్యాలయం ప్రాంతంలో భక్తులు నిలకడగా




ఉంటున్నారు. ఈ ఏరియా అంతా శుభ్రంగా పారిశుధ్య పనులు చేయించాని ఎండోమెంట్ అ ధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలను సంబంధిత అధి కారులు గాలికి వదిలేశారు. ఎప్పటిమాదిరిగానే నిర్లక్ష్యంగా ఉంటున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేప ట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కానీ దేవాదయశాఖ అధికారులు మాత్రం పట్టించు కున్న దాఖలాల్లేవంటున్నారు.

**భక్తులకు తాగునీటి సౌకర్యం ఏది :**

జాతరకు వచ్చిన భక్తులకు తాగునీటి సౌకర్యం లేకు దాహంతో అలమ టిస్తున్నారు. గద్దెల ఏరియాలో భక్తులకు తాగునీటి ఏర్పాట్లు చేయాలని చెప్పినా ఫలితం లేకుండా పోయిందంటున్నారు. దర్శనానికి వచ్చిన భక్తు లకు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. బయట దుకాణాల వద్ద నీళ్లుక కొను క్కొని దాహం తీర్చుకుంటున్నామని అంటున్నారు. వచ్చేవారం మేడా రంలో కలెక్టర్ సందర్శించి జరుగుంది. ఎక్కడ సౌకర్యాలు ఏర్పాటు చేస్తారో పరిశీలన చేస్తారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసు కుంటామని కలెక్టర్ సూచించారు.

# పర్యావరణహితంకై మొక్కలు నాటాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్,జూలై14,ప్రభాతవార్త*



పర్యావరణహితంకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆదివారం చీఫ్ అడ్వైజర్ బిక్కి వెంకటేశ్వర్లు అధ్య క్షతన జరిగిన హైమాగార్డెన్ 6వ వార్డ్ కోత్వలంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లా డుతూ హైమాగార్డెన్‌లో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుక రావాలని వాటి పరిష్కా ౼నికి కృషి చేస్తానన్నారు. సొసైటీలో రోడ్లు, డ్రైనేజి వ్యవస్థను నిర్మించే విధంగా కృషి చేస్తానన్నారు. సొసైటి ఆధ్వర్యంలో ఎమ్మె ల్యేను శాలువాతో సత్క రించారు. అనంతరం హైమాగార్డెన్ సొసైటి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షునిగా చల్లగుండ రాజేష్, ప్రధాన కార్య దర్శిగా కన్నా అశోక్ బాబు, కోశాధికారిగా ఎ.వెంకటేశ్వర్‌రావు, సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మో హన్‌రెడ్డి, నాయకులు ఘనపురం అంజయ్య, కోడి శ్రీను, హరిసింగ్, శంతన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తులే వారికి జీవనాధారం

**-చెయి ఆడితేగాని డొక్కాడదు**
**-చేతి కలలకు జీవం పోస్తున్న వైనం**
**-ప్రభుత్వం ఆదుకోవాలంటూ విన్నపం**

*మహబూబాబాద్,జూలై14,ప్రభాతవార్త*



చేతి వృత్తులే వారికి జీవనా ధారం. చెయి ఆడితే గాని వారికి కడుపు నిండదు. నిత్యం బుట్టలు అల్లుతూ వారు జీవనం సాగిస్తు న్నారు. వివరాల్లోకి వెలితే రాచర్ల పొతయ్య తన కుటుంబంతో పాటుగా పట్టణంలోని బయ్యారం రోడ్డు ప్రక్కన టార్పాలిన్ వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. వారికి వచ్చే హస్తకళలతో వివిధ రకాల డిజైన్‌లతో బుట్టలు అల్లి వాటిని విక్రయించి పొట్ట గడుపుకుంటున్నారు. అయితే వారు బుట్టలు తయారు చేయడానికి పెట్టుబడి అధిక మవుతుండడంతో ఆర్ధికంగా ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుట్టలకు వాడే రకరకాల వైర్లను దూరప్రాంతాల నుండి కొనుగోలు చేస్తున్నామన్నారు. వాటితో పాటు బుట్టలు అల్లడానికి ఉపయోగించే ఈత కొమ్మలను కోసుకొచ్చి ఆరబెట్టి చిన్నచిన్న ఈకలుగా చేసి వారు కొనుగోలు చేసిన వైర్లతో కలపి రకరకాల కలర్లతో అందమైన డిజైన్‌ల బుట్టలను తయారు చేస్తున్నారు. ఒక రోజుకు కనీసం 5బుట్టలను తయారు చేస్తున్నట్లు తెలిపారు. వాటిని విక్రయించడానికి పట్టణంలో వాడవాడన తిరిగి విక్రయిస్తు న్నామన్నారు. ఒక్కొబుట్టకు రూ.100 లకు విక్రయిస్తున్నామన్నారు. ఇదే బుట్టను బడా దుకాణాల్లో కొనాలంటే కనీసం 150నుండి 200వరకు పెట్టాల్సి వస్తుందన్నారు. మా దగ్గర కేవలం రూ.100కే విక్రయి స్తున్నామన్నారు. పెట్టుబడి పోను మిగిలినవి కనీస అవసరాలకు కూడా సరిపోవట్లేదని అంటున్నారు. ఈ వృత్తి వారి తాతాల నుండి వస్తుందని డబ్బులు పెద్దగా మిగులకపోయినా వృత్తిని కొనసాగిస్తున్నామన్నారు. ప్రోత్సా హం అందిస్తే బుట్టలతో పాటు వివిధ వస్తువులను కూడా అందంగా తయారుచేసి ఇస్తామని వారు అంటున్నారు. ప్రభుత్వం ఆలోచించి హస్తకళా నైపుణ్యాన్ని ప్రోత్స హించి మమ్ములను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. నేటి సమాజంలో లక్షల్లో ఖర్చుచేసి పరిశ్రమలు ఏర్పాటు చేసి ఇలాంటి వస్తువులు తయారుచేస్తున్న ఈ రోజుల్లో ఇలాంటి హస్తకళా నైపుణ్యం వారు ఇంకా ఉన్నందున వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఎంపి బలరాంనాయక్‌కు ఘన సన్మానం

*మహబూబాబాద్,జూలై14,ప్రభాతవార్త*



మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పొరిక బలరాం నాయక్ విజయం సాధించిన సందర్భంగా ఘనంగా సన్మా నించారు. ఆదివారం స్థానిక బాలాజీగార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే మురళీనాయక్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభకు ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ పాల్గొన్నారు. బలరాంనాయక్ ఎంపిగా విజయం సాధించడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం బలరాంనాయక్‌ను శాలువ, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో ఎట్టకేలకు ప్రారంభమైన రహదారి అభివృద్ధి పనులు

## - మంత్రి ఉత్తమ్ ఆదేశాలతో చురుకుగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు



*నేరేడుచర్ల జూలై 14 (ప్రభాతవార్త)*

నేరేడుచర్ల మున్సిపాల్టీలో ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ.15 కోట్లతో చేపట్టి నిలిచిపోయిన అభివృద్ధి పనులు ఎట్టకేలకు నిర్మాణ పనులు చేపట్టారు. సుమారు గత రెండు సంవత్సరాల క్రితం ఈ అభివృద్ధి పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నూతన మున్సిపాల్టీగా ఏర్పాటైన నేరేడుచర్లకు గత ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి రూ.15 కోట్లు మంజూరు చేయగా స్థానిక జాన్‌పహాడ్ రోడ్డు, రామాపురం, పాత నేరేడుచర్ల రహదారుల విస్తరణ పనులు చేపట్టారు. కేవలం విస్తరణ పనుల కోసం అవసరమైన మేరకు దుకాణాలను తొలగించి, మురుగు కాలువలను నిర్మించి రహదారికి ఇరువైపులా కంకర పోసి తారు రోడ్డు వేయకుండా విడిచిపెట్టారు. గత ఏడాదిన్నర నుంచి ఇదేవిధంగా ఉండటంతో దుకాణదారులు, వినియోగదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దుకాణాలు కూల్చినంత వేగంగా పనులు చేపట్టకపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 4న హుజూర్‌నగర్ శాసనసభ్యులు, రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేరేడుచర్ల మున్సిపాల్టీలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు, పత్రికా విలేకర్లు అసంపూర్తి నిర్మాణంలో ఉన్న రహదారుల సమస్యను మంత్రి దృష్టికితెచ్చారు, జాన్‌పహాడ్ రోడ్డులో విద్యుత్ స్తంభాలు మార్చి వేసే పని ఉన్నందున విస్తరణ పనుల్లో జాప్యం జరిగిందని మంత్రి దృష్టికి తేగా విద్యుత్ పనులు త్వరగాపూర్తి చేసి రహదారి విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో గుత్తేదారులు ప్రస్తుతం మున్సిపాల్టీ రోడ్డులో ఉన్న నిర్మాణపు పనులనుముమ్మురం చేశారు. అంతేగాకుండా స్థానిక రామాపురం రోడ్డు విస్తరణ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆశాడి ఉత్సవాల్లో పాల్గొన్న రాజాపేట శాఖ భక్త బృందం

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట శాఖ బృందం ఆదివారం మర్కుకు ఆశ్రమంలో జరుగుతున్న 93వ ఆశాడి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలలో ఆలయాల దర్శనం స్వామివారి సమాధి వద్ద పూజలు చేసిన అనంతరం ఉత్సవాలలో పాల్గొని ఆలయ ప్రదక్షణ ఊరేగింపు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో రాజాపేట శాఖ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆశాడి ఉత్సవాలలో పాల్గొన్నందున రాజాపేట శాఖను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, బల్ల దామోదర్, మార్త జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసులు, బెజుగం నాగభూషణం, బీర్రు శ్రీనివాసులు, పెద్ది సంతోష్ కుమార్, గంగిశెట్టి రాజు, ఆడెపు శేఖర్ సకినాల చిరంజీవులు, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. బేగంపేటకు చెందిన బోగ హరినాథ్, చెడదీపు సత్యం, రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి భజన మండలి అధ్యక్షులు బాబురావు బృందం, చల్లూరు శాఖల భక్తులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో భక్తుల రద్దీ అధికం

## -ఆదివారం కావడంతో ఆలయానికి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు

*యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):*





ప్రముఖ పుణక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్తులు ఉచిత దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం... ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది... ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి.. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి క్యూలైన్‌లో భక్తులు బారులు తీరారు.. ఆలయంలో మొక్కు కళ్యాణములో అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దాదాపు ఒక గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్ స్టాండ్‌లో భక్తుల సందడి అధిక సంఖ్యలో నెలకొంది.

# రైతు బంధు, దళిత బంధు లెక్క కూలి బంధు ప్రవేశపెట్టాలి

*తిరుమలగిరి (ప్రభాతవార్త):*

తిరుమలగిరి మున్సిపల్ ఏర్పడడం వల్ల సుమారు 4000 మంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కోల్పోవడం జరిగిందని మున్సిపల్ ఏర్పడి ఉపాధి హామీ బంద్ చేయడం వల్ల అనేక మంది కూలీలు వివిధ గ్రామాలకు ఆటోలపై, ట్రాక్టర్ల మీద 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి కూలు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్నటువంటి ప్రభుత్వం మున్సిపల్ కేంద్రాలలో కూలీల సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కూలీల ఆగ్రహానికి ప్రభుత్వం గురిగాక తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లింగమ్మ, కడం లక్ష్మి, శోభ ఎల్లమ్మ, సంధ్య, లక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి మందుల సామేలు

*తిరుమలగిరి (ప్రభాతవార్త):*

ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి ఎమ్మెల్యే మందుల సామేలు అని నకిరేకల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం తిరుమలగిరి మార్కెట్ యార్డులో నిర్వహించిన మందుల సామేలు జన్మదిన వేడుకల సభలో ఆయన మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు తెలంగాణ ఉద్యమంలో పాటుపడిన వ్యక్తిగా గుర్తించి 51 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించారని చెప్పారు. ఆనాడు వయోజనుల కోసం రాత్రి బడులలో అక్షరాలు నేర్పిన వ్యక్తిగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలిసిన వ్యక్తిగా వాటిని పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తారని చెప్పారు. ప్రజల ఆదరాభిమానాలు మూరగొన్న వ్యక్తి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారున్ని గుర్తించి ప్రజలకు సేవ చేయడానికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సామేలుకు అండగా నిలబడి మరింత బలాన్ని చేకూర్చి



ప్రజల సమస్యలను పరిష్కరించడానికి సహకరించాలని కోరారు. ఓడిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, నోరు అదుపులో పెట్టుకోవాలని చెప్పారు.



## -ప్రజలకు నిరంతరం సేవ చేస్తా: మందుల సామేలు

ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు పోతున్నానని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సేవ చేయడానికి మంచి అవకాశం కల్పించిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మందుల సామేలును కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సామేలు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్ పూలే విగ్రహాలకు ఎమ్మెల్యే మందుల సమయంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామేలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించి కాంగ్రెస్ రోడ్డు నుంచి మార్కెట్ వరకు డప్పులు, నృత్యాలు, లంబాడి డాన్సులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మిర్యాలగూడ ఎమ్మెల్యే కేవల్‌ఆర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.నరేష్, పాటల రచయిత జయరాజు, విమలక్క, ఏపూరి సోమన్న గిద్దె రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## -అంతా ముందుండి నడిపిన జనార్దన్

తిరుమలగిరి మార్కెట్ యార్డులో ఆదివారం నిర్వహించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని కానంగాన్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జానర్దన్, మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్ కలిసి సభ విజయంతం చేయడానికి కృషి చేశారు. సభ నిర్వహణకు ఏర్పాట్లు, హైదరాబాదు నుండి తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాకు వచ్చిన ఎమ్మెల్యే సామేలుకు డప్పు నృత్యాలు, గిరిజనుల సాంప్రదాయ నృత్యాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. భారీ క్రేన్‌తో గజమాలను ఎమ్మెల్యేకు అలంకరించారు. తెలంగాణ చౌరస్తాలోని అంబేద్కర్, పూలే విగ్రహాలకు సామేలు పూలమాలలు వేశారు. మహిళా డప్పుల నృత్యాలు గిరిజనుల ఆటపాటలతో తెలంగాణ చౌరస్తా నుండి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సభ ప్రాంగణం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. డప్పు కళాకారులు, గిరిజనుల నృత్యాలు, ర్యాలీ, సభ సజావు సాగడానికి కృషి చేశారు. సభ ఘనంగా జరిగింది. జన్మదిన వేడుకల సభకు వచ్చిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ఏలంటి లోటుపాటులు లేకుండా భోజన వసతులు వీరు సమకూర్చడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంతృప్తి వ్యక్తం చేశారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక పూజలు

..వర్షాలకోసం కప్పలకు పెళ్లి

...వరుణదేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు పూనుకున్న గ్రామస్తులు

**చింతపల్లి,14జూలై,ప్రభాతవార్త:**

తమ కోర్కెలు తీరాలని చాలామంది దేవుళ్లకు పూజలు చేస్తారు.ముఖ్యంగా వరుణుడి కటాక్షం కోసం అభిషేకాలు చేస్తారు. కానీ ఓ పల్లెవాసులు మాత్రం వర్షాలు కురవాలని కప్పలకు పెళ్లి చేశారు.చింతపల్లి మండలంలో జరిగిన ఈ వింత ఆచారం గురించి వివరాల్లోకి వెళ్తే..వర్షాకాలం మొదలై 2 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు వరుణ దేవుడు కరుణించకపోవడంతో రైతాంగం ఆంధోళన చెందుతోంది.వర్షాలు లేకు అదును దాటిపోతుందని రైతులు ఆవేధన పడుతున్నారు.చింతపల్లి మండలం హరిజనపురం గ్రామంలో వర్షాలు కురవకపోవడంతో పత్తి రైతులు రెండు మూడుసార్లు వేసిన విత్తనాలు మొలకలు రాకపోవడంతో తీవ్ర నిరాశ చెందారు. ఎకరాలకొద్ది పత్తి విత్తనాలు వేసినా వర్షాలు వస్తాయో లేదోఅని రైతులు దిగులు చెందు తున్నారు.పెట్టిన పెట్టుబడి వృధా అవుతుందని ,అప్పులపాలు కాక తప్పదని రైతులు ఆంధోళన చెందుతున్నారు.దీంతో గ్రామస్తులు ,రైతులు కప్ప కాముడు ఆటతో గ్రామదేవతకు పూజలు నిర్వహించారు.రెండు కప్పలకు పెళ్లి చేశారు.వ్యవసాయ నాగలికి ఉపయోగించే కానికి కప్పలు కట్టి గ్రామంలో



ఊరేగించారు.ప్రతి ఇంటి గడపవద్ద కప్ప కాముడుకు నీళ్ల పోసి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని,తాము సిరులు పండించు కునేలా వరుణుడు కరుణించి పాడి పంటలు పండాలని పశు పక్ష్యాదులు చల్లగా ఉండాలని వరుణదేవుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఎప్పుడైనా వర్షాలు కురవకపోతే కప్పలకు పెళ్లి చేస్తే వర్షాలు కురుస్తాయని గ్రామస్తులు చెబు తున్నారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి,శ్రీనయ్య, సప్పిడి ఇద్దయ్య, కంబాల పల్లి కృష్ణయ్య,ముసుకు వెంకటయ్య,జిల్లా నాగేష్,జిల్లా సురేష్, తుంగెళ్ల లక్ష్మయ్య, ముసుకు వాళ్లయ్య,కుర్మేటి ఇంద్రయ్య, గాదెపాక ఆరోగ్యం, రాము లు, ఎల్లయ్య, వెంకటయ్య, జంగయ్య, రామకృష్ణ, యాదగిరి, కొండల్, మాస్ యాదయ్య, అనిల్,మధు, వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంజాయిని అరికట్టడంలో అధికారులు విఫలం




...ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

**మునుగోడు,14జూలై,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో గంజాయి,కొకెన్ లాంటి మాదక ద్రవ్యాలను అరికట్టడంలో పోలీస్ పంచాయతీ అధికారులు విఫలం అయ్యారని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం మునుగోడు పట్టణ సిపిఐ నిర్మాణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.విద్యార్థులు ,యువత గంజాయిలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి మత్తులో తూగిపోతున్నారని,వాటి అరికట్టాల్సిన పోలీసులు, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.పట్టణంలో అనేక కిల్లి కొట్టుల్లో గంజాయితోపాటు గుట్కా,పాన్‌పరాగ్‌లు సప్లై చేస్తున్నారని,గ్రామ చివరి ప్రాంతంలో యువత బైకులపై సంచరిస్తూ మహిళలను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని,వీరిపై నిఘా పెట్టాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని అన్నారు.ఇటీవల పోలీస్ స్టేషన్‌లో గంజాయికి బానిసలైనవారు స్వైరవిహారం చేశారన్నారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి ,మండల కార్యదర్శి చాపల శ్రీను మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలని అందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు.గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.ఈ సమావేశం ఎండి జానీ అధ్యక్షతన జరుగగా, మండల కార్యవర్గ సభ్యులు దుబ్బ వెంకన్న, రేవల్లి అంజయ్య, పాలకూరి యాదయ్య, దుబ్బ సైదులు,మునుగోటి లింగస్వామి, ఎల్లస్వామి, గడ్డం నరేష్,బోయపర్తి యాదయ్య,దుబ్బ ప్రమోద,తదితరులు పాల్గొన్నారు.

# చలో సెక్రటేరియట్

...బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**చింతపల్లి,14జూలై,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర బిసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెక్రటేరియట్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం సందర్భంగా చింతపల్లి బిజెపి నాయకులును ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గుచేటని,రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనం అని భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు అన్నారు.ఆదివారం చింతపల్లి మండలంలో బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.అరెస్టు అయినవారిలో బిజెపి చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్‌గౌడ్, యువమోర్చా




నాయకులు గజ్జె అభినవ్,సోమరాజు ప్రదీప్‌కుమార్, మహేందర్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, జులై 14 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి మండలంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండలానికి చెందిన యువకులు సమ్మక్క సారక్కలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవార్లకు బంగారాన్ని సమర్పించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని కోరుకున్నారు.సమ్మక్క సారక్కలను మండలానికి చెందిన బొబ్బలి దేవేందర్, చిట్యాల రవి చందర్, పంజాల రామలింగం,తేళ్ళ సందీప్, పెరుమాళ్ళ రవి దంపతులు కుటుంబ సమేతంగా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజించుకున్నారు.



# 16న దేవరకొండకు ఎంపి రఘువీర్‌రెడ్డి రాక

**దేవరకొండ, జులై 14, ప్రభాతవార్త:**



దేవరకొండ నియోజకవర్గంలో ఈనెల 16న నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి గెలిచిన మొదటి సారిగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌తో కలిసి పర్యటించనున్నారు. నేరేడుగొమ్ము మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవనాన్ని ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిత్రపక్షాల నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు, అధికారులు పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.




# 200 సంవత్సరాల పూర్వం నాటి "జంట శ్వేతనాగుల ఆలయం"

..నాటి చరిత్రకు నిదర్శనంగా పురాతన జమ్మిచెట్టు



**చండూరు రూరల్,14జులై,ప్రభాతవార్త:** మండల పరిధిలోగల బంగారిగడ్డ గ్రామంలో 200 సంవత్సరాలకు పూర్వం వెలసిన "జంట శ్వేతనాగుల ఆలయం" మరోసారి ప్రతిష్టకు నోచుకోనుంది.ఈ ఆలయానికి ఎంతో చరిత్ర ఉందని వారి వంశస్తులకు కలలో వచ్చి అమ్మవారు చెప్పినట్లు.పుట్టను మార్చుదాం అనుకున్న క్రమంలో వారి వంశంలో ఒకరైన నిఖిల్ నర్సింహారావుకు భౌతికంగా శ్వేతనాగు కనిపించడం జరిగిందని తెలిపారు.అప్పటివరకు నమ్మకం లేని తనకు ఇది చాలా వింతగానూ సంభ్రమాశ్చర్యం కలిగించింది. ఈ పుట్ట అడుగు భాగంలో 20 ఫీట్లలోతులో అమ్మవారి విగ్రహం ఉందని,ఆలయానికి చాలాకాలంగా నాటి చరిత్రకు నిదర్శనంగా పురాతన జమ్మిచెట్టుకి అనాదిగా గ్రామస్తులు అంతా పూజలు చేయడం ఆనవాయితీ అని శాస్త్ర పండితులు శ్రీనివాస శర్మ ఆలయాఇన్న చూడకుండానే చెప్పారు.భారీ మొత్తంలో ఆలయ నిర్మాణం నోచుకోనుంది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మర్రిగూడ,14జులై,ప్రభాతవార్త:**




మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో చదువుకున్న 10వ తరగతి విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనంను నిర్వహించారు.నాటి బాల్యంలో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులు మధ్య జరిగిన కొన్ని సమయ సందర్భాలను గుర్తు చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి వారి జీవిత గమన విధానం తెలియపరిచారు. పరస్పర సహ కారంతో స్నేహబంధం దృఢ సంకల్పంతో కలకాలం ఉంటుందని ఒకరినొకరు తమ మనోభావాలను వ్యక్త పరిచారు.18 సంవత్సరాల తర్వాత ఈ అపూర్వ సమ్మేళనం నిర్వహించి తాము బాల్యంలోకి వెళ్లినట్లుగా ఆనందం వెలి బుచ్చారు. అనంతరం నాటి తమ ఉపాధ్యాయులను శాలు వాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు.పరస్పరం విద్యార్థిని విద్యార్థులు జ్ఞాపి కలను అందజేసుకుని మరోసారి తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్‌రావు, శ్రీనివాస్, వీరేశం, రాంరెడ్డి, చంద్రశేఖర్,నర్సింహ, శ్రీరమణ, సులేమాన్, లక్ష్మయ్య, పూర్వ విద్యార్థులు లింగయ్య, కొండల్‌రెడ్డి, కె.వెంకటయ్య,ఎస్. నర్సింహ, కె.యాదగిరి, ఎండి జహంగీర్, రాజేష్, జి.పెద్దిరాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ స్కూల్ విద్యపై అవగాహన కల్పించండి

## -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత



మిర్యాలగూడ, జూలై 14 ప్రభాతవార్త

మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్రీస్కూల్ విద్యపై ప్రజల్లో అవగాహన కల్పించాలనిమిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. తమశాఖ అధ్వర్యంలో ఈనెల 15 నుండి 20 వరకు ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన' అమ్మమాట-అంగన్‌వాడీ బాట' కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్చండి-వారి భవితకు పునాది వేయండి అనే నినాదంతో ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ర్యాలీలు, అవగాహన సదస్సులు తదితర రోజు వారి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఐసిడిఎస్‌శాఖ తరపున కొత్త ఫ్రీస్కూల్ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టిందని, వాటిపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ప్రజాప్ర తినిధులు, పాఠశాలఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద, యువజన సంఘ ాలు, ఓత్సాహికులైన యువత, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకొని పండుగ వాతావరణంలో కార్యక్ర ామాలు నిర్వహించాలన్నారు. ఈసిసిఈడే, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి ఫ్రీస్కూల్ విద్యపై ప్రాముఖ్యతను తల్లిదండ్రులు, గ్రావ ఎస్తులక ంతె లియజేయాలన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం

## -మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, జూలై 14 ప్రభాతవార్త



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిందని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 40 రోజులుదాటిందని, ఇప్పటి వరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మాజీ ఎమ్మెల్యేజూలకంటి రంగారెడ్డి ధ్వజమెత్తారు. అదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ పార్టీ ఫిరాయిలు తప్ప, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని అరోపించారు. దేశ రాష్ట్ర ప్రయోజనాలను ప్రభుత్వాలు మర్చిపోయారన్నారు.వంద రోజుల్లో అరు గ్యారెంటి పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అందులో ఒకటి రెండు హామీలు తప్ప మిగిలినపథకాలు ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫి, పెన్షన్ పెంపు, వ్యవసాయ ప్రణాళిక, నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వంఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రైతు భరోసా అమలు చేసేందుకు ఇప్పుడు రైతుల అభిప్రాయాలు సేకరించడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో13 సమస్యలపై ఇప్పటికే ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారం కోసం కృషి చేయలన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలనుచిత్తశుద్దితో అమలు చేయాలని, లేకపోతే భవిష్యత్‌లో ప్రజా ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కమిటి సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రెమడాల పరుశురాములు, పాదూరి శశిధర్‌రెడ్డి, రామ్మూర్తి, పత్తిపాక అప్పారావు,ఉన్నం వెంకటేశ్వర్లు, చారి తదితరులు పాల్గొన్నారు.

# రేపు సిపిఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం

మిర్యాలగూడ, జూలై 14 ప్రభాతవార్త

ఈనెల 16న ఉదయం 10గంటలకు మిర్యాలగూడ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశాన్ని స్థానికంగా పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐమండల కార్యదర్శి మహ్మద్ సయ్యద్ తెలిపారు. అదివారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈనెల 21న మిర్యాలగూడ, 22న దామరచర్ల,24న వేములపల్లి మండలాల నిర్మాణ సమావేశాలు జరుగుతాయన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశాలు నిర్వహించి భవిష్యత్‌పై కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరుకావాలన్నారు.

# పేద విద్యార్థికి చేయూతనందించిన డాక్టర్ రమాదేవివెంకట్‌యాదవ్

మిర్యాలగూడ, జూలై 14 ప్రభాతవార్త

ఉన్నత చదువులకు అర్థిక ఇబ్బందులు అడ్డంకులు కాకూడదని సౌ హృదయంతో పేద విద్యార్థికి రూ.10వేల అర్థిక సాయంఅందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు డాక్టర్ రమాదేవివెంకట్‌యాదవ్. వివరాల్లోకి వెళ్లితే..మిర్యాలగూడ మండలంయాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన కుంచం శివ ఇటీవల ప్రకటించిన జేఈఈ మైన్స్‌లో అల్ ఇండియాస్థాయిలో 211వ ర్యాంక్ సాధించిబాంబే ఐఐటిలో సీటు సాధించారు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి ఉన్నత విద్యకు అవసరమైన అర్థిక సాయం అందించడం తనకుసంతృప్తిని ఇచ్చిందని డాక్టర్ రమాదేవెంకట్‌యాదవ్ అన్నారు. అతనిలో ఉన్న ప్రతిభకు అర్థిక ఇబ్బందులు అడ్డంకి కారాదానే సంకల్పంపట్టుదలతో ప్రతిష్టాత్మకమైన ఐఐటిలో సీటు సాదించడం అభినందనీయమన్నారు. ఇప్పటి వరకు నిరుపేదల విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలుఅందిస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ మహిళా కళాశాలలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీకి వినతి

మిర్యాలగూడ, జూలై 14 ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్, డిగ్రీకళాశాలలను మిర్యాలగూడలో ఏర్పాటు చేయాలని ఉపాద్యాయుల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి ఎస్‌ఎఫ్‌ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, కుర్రా సైదానాయక్‌లు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రాంతానికి చెందిన ఎస్‌టి,ఎస్‌సి, బిసి, మైనార్టీ పేద విద్యార్థినిలు వేలాదిమం దివిద్యనభ్యసిస్తున్నారని, పదో తరగతి పూర్తి చేసుకొని పై చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థిత నెలకొందన్నారు. తక్షణమే ప్రభుత్వంపేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ మహిళా కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించి విద్యనుబలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వీరన్న, సంపత్, ప్రసన్న, వైష్ణవి, తరుణ్, సిపాయి, రాజా, దత్తు, శ్రీకాంత్‌తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అరెస్ట్

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులను గుండాల పోలీసులు ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేసి పోలీసులు నిర్బంధించారు. అధికారంలోకి వచ్చి 200ల రోజులు అయినప్పటికీ ఎలాంటి హామీలు నెరవేర్చలేని అసమర్థత ప్రభుత్వాన్ని ఎక్కడ ప్రతిపక్షాలు అడ్డుకుంటా యోనన్న భయంతో అక్రమ అరెస్టులు చేస్తున్నారని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ దివాకర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు సింగారం రాజు, బీఆర్ఎసన యూత్ మండల అధ్యక్షులు అట్ల రంజిత్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ జనరల్ సెక్రెటరీ గడ్డమీద మహోదయలు ఆరోపించారు.



## మిర్యాలగూడ వార్త

# ఘనంగా గాయం ఉపేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, జూలై 14 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుఅధ్వర్యంలో అదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే బిఎల్అర్ తనయుడు సాయిప్రసన్న, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఉపేందర్‌రెడ్డికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు జగ్గారెడ్డి, వంకాయలపాటి చలపతిరావు, సజ్జల రవీందర్‌రెడ్డి, దండా ప్రభాకర్‌రెడ్డి, వార్డు ఇంచార్జిలు పాతూరి ప్రసాద్, బంటు వెంకటేశ్వర్లు, చెరుకూరి కోటేశ్వర్ం ావు(కోటి),కుక్కల సురేష్, సతీష్‌రెడ్డి, బొంగరాల కిరణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాస్ స్ఫూర్తితో సామాజిక సేవ

మిర్యాలగూడ, జూలై 14 ప్రభాతవార్త



సినిమా నటుల అబిమాన సంఘాలు వారి సినిమా విడుదల రోజు, పుట్టిన రోజు వేడుకలే కాకుండా సామాజిక స్పృహతో సమాజాభివృద్దికిసేవా కార్యక్రమాలు చేపట్టాలని సినీనటుడు ప్రభాస్ అభిమాన సంఘం మిర్యాలగూడ పట్టణ ఉపాధ్యక్షులు కలకొండ శివ అన్నారు.మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని వృద్దాశ్రమంలో అదివారం వృద్దుల సమక్షంలో కేక్‌కట్ చేసి తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన ప్రతి పుట్టిన రోజు సందర్భంగా ప్రభాస్ అభిమాన సంఘ సభ్యులతో కలిసి రక్తదాన శిబిరాలు, పారిశుద్య కార్యక్రమాలు, అనాథ పిల్లలకు, వృద్దులకు దుస్తులు, దుప్పట్లు, ఉచిత వైద్య శిబిరాలు, కళ్లద్దాలు, అపదలో ఉన్న రోగులకు అవసరమైన రక్తాన్నితన మిత్ర బృందం ద్వారా అందించి వారికి ప్రాణదానం చేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగానే వృద్దులకు బాక్స్‌లు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అబిమాన సంఘ సభ్యులు శివశంకర్, వాసు, జానీ, వినోద్, హన్మంతు, పవన్‌లున్నారు.

# వర్షాల కోసం కప్పకాముడు ఆడిన మహిళలు



*రామన్నపేట, జూలై14 ప్రభాతవార్త*

సకాలంలో వర్షాలు కురవాలని కోరుతూ మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్లో ఆదివారం స్థానిక మహిళలు కప్పకాముడు ఆడారు. కర్రకు కట్టిన కప్పకు పూజలు చేసి నీటితో అభిషేకాలు చేస్తూ మహిళలు ఆటపాటలతో వర్షాల రావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రైతులు కందుల హనుమంతు, పెద్దబోయిన శంకరయ్య, హరే రాములు, బండ శ్రీశైలం, గాదె రాము, ఫర్టిలైజర్ వెంకట్‌రెడ్డి, మహిళలు గొర్ల అండాలు, నకిరెకంటి సుజాత, గాదె పద్మ, నకిరెకంటి దేవేంద్ర, బొడ్డు మణెమ్మ, గాదె లక్ష్మమ్మ, గోర్ల గీత, మేడి రాములమ్మ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలు



*నూతనకల్,14జులై,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకలను కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు తొనుకూరి సైదులుగౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, నాయకులు లింగంపల్లి మాజి సర్పంచ్ గోరుగంటి ఉషా రామకృష్ణారావు, ఉప్పల పాపయ్య, పన్నాల మల్లారెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, సురుకంటి చంద్రారెడ్డి, బంటు బద్రి, క్రాంతి, బొడ్డుపల్లి అంజయ్య, లింగాల రామచంద్రయ్య, అనంతుల నాగలింగం, పగిళ్ల అశోక్‌రెడ్డి, సాగర్, జహంగీర్, ప్రశాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*ప్రభాతవార్త, సూర్యాపేట:*

స్నేహమేరా జీవితం అంటూ సూర్యాపేట పట్టణంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాల 2003-04 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు తమ ఆత్మీయ సమ్మేళనాన్ని స్థానిక శ్రీ గ్రాండ్ హోటల్ నందు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. 2003-04లో చదివి నేడు ఉపాధ్యాయులుగా, పోలీసులుగా, వైద్యులుగా అనేక రంగాలలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో సేవలను అందిస్తున్న వారంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. తమ ఉన్నత విద్యాభ్యాసం, ఉద్యోగం గురించి మిత్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మిమిక్రీ షోలు అలరించాయి. పాఠశాల రోజులలో జరిగిన సంఘటనలను పలువురు విద్యార్థులు ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకుని తమ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తమకు పాఠాలు చెప్పిన గురువులు పాఠశాల ప్రిన్సిపాల్ మర్రి హనుమంతరావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీను(హిందీ), శ్రీను(గణితం) వెంకటరెడ్డి, కాంతారావు, అన్నపూర్ణ, కృష్ణవేణి, లింగయ్యలను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బూరుగడ్డ గ్రామ యువకుల శ్రమదానం



*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 14 ప్రభాతవార్త*

పుట్టిన ఊరు అంటే కన్నతల్లితో సమానం. కన్నతల్లి లాంటి పుట్టిన ఊరికోసం కొంత సమయం కేటాయించాలని హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ మాచవరం గ్రామ యువకులు అనుకున్నారు. ఆదివారం గ్రామ యువకులంతా కలిసి గ్రామంలో శ్రమదానం చేశారు. గ్రామంలోని హైస్కూల్‌లో ఉన్న పిచ్చి చెట్లను తొలగించడం, గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించడం, రోడ్డుపై ఉన్న చెత్త, ప్లాస్టిక్, పిచ్చిగడ్డిని తీసివేసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు గత కొద్ది రోజులుగా డెంగ్యు జ్వరాల బారిన పడుతున్నారన్నారు. కావున గ్రామంలోని ప్రజలకు తమ ఇంటి పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామ యువకులందరు శ్రమదానం చేయడం పట్ల గ్రామ ప్రజలు వారికి అభినందనలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*పెన్‌పహాడ్,14జులై,ప్రభాతవార్త:*

గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి విద్యనందించిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు. పూర్వ విద్యార్థులు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగ వ్యాపారాలు, కుటుంబ నేపద్యాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. అనంతరం విందులు ఆరగించారు. ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణచందర్‌రెడ్డి, వీరారెడ్డి, అంతయ్య, మధుసూదన్, బుచ్చిరెడ్డిలను శాలువాలు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం. నగేష్, జి. సైదులు, ఎం. రాంబాబు, డి. ప్రదర్శన్, ఎస్. ప్రసాద్, పి. నాగరాజు, పి. నాగమణి, స్రవంతి, జ , ఎలమంద, తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

# ప్రభుత్వ ఉద్యోగస్తుల నూతన అద్యక్షునిగా సోమేశ్వర్‌రెడ్డి

*రామన్నపేట, జూలై14 ప్రభాతవార్త*



మండలంలోని నీర్నెంల గ్రామ ప్రభుత్వ ఉద్యోగస్తుల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అద్యక్షునిగా గంగుల సోమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చల్లా ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా నోముల యాదగిరి, కోశాధికారిగా సుర్వి శ్రీనివాస్‌గౌడ్, సహాయ కార్యదర్శి నాగటి స్వామి, గౌరవ సలహాదారులుగా తిరుగుడు మల్లికార్జున్, నోముల నరసింహ, దొడ్డి స్వామి, నాగటి సోములు, యం.నవనీత, రమాశంకర్, బిక్షం, బాబు, శ్రీనివాస్‌రెడ్డి, రవి, శోభలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అద్యక్షులు సోమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ యువతకు క్రమశిక్షణ, నిబద్ధతతో ఉపాధి అవకాశాలకు తోడ్పాటును అందిస్తానని, ఎల్లవేళలా తన సహాయసహకారాలు వారికి ఉంటాయని తెలిపారు. అనంతరం ఐదు సంవత్సరాలు పదవీకాలం పూర్తి చేసుకుని పదవి విరమణ పొందిన గ్రామ సర్పంచి ముత్యాల సుజాతరవి, వైస్ ఎం.పి.పి నాగటి ఉపెందర్, ఉపసర్పంచి చల్లా అనితాసత్యప్రకాష్‌లతో పాటు వార్డు సభ్యులను ప్రముఖులు ఘనంగా సన్మానించారు.

# గ్రామ ప్రజలంతా పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

*మేళ్లచెరువు జూలై 14 ప్రభాతవార్త*



మండలంలోని కందిబండ గ్రామంలో ఆదివారం జరిగిన శానిటేషన్, క్లోరినేషన్, ప్లాంటేషన్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపివో గోపి మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా గ్రామంలో, ఇంటి పరిశుభ్రతకు, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పుర వీధుల పరిశుభ్రత, మురికి కాలువల పరిశుభ్రత పట్ల గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. త్రాగు నీటి సరఫరా పైపులు లీకేజీ లేకుండా చూడాలని, మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, మంచినీటి ట్యాంకు లను క్లోరినేషన్ చేపట్టాలని, పల్లె ప్రకృతి వనాల మొక్కల పెంపకంలో శ్రద్ద చూపాలని కోరారు. వర్షాకాలంలో పలు సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు అన్ని చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామంలో జరుగుతున్న శానిటేషన్, పరిశుభ్రత పనులను, మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ పనులను, వన మహోత్సవాలను, మంచి నీటి బోరింగుల మరమ్మతులను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ రషీద్, ఉపేందర్, గోవిందు, శ్రీను, నారపురెడ్డితో పాటు స్థానిక ప్రభుత్వ సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ అరెస్టులు అప్రజాస్వామికం

## పల్లె సంతోష్ గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్మెట్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకులను, నిరుద్యోగ నిరసనలో భాగంగా ముందస్తు అరెస్టులలో భాగంగా ఆదివారం రాజాపేట మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్‌ని ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యంత్రికి పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ, సమయం ఏమాత్రం కూడా నిరుద్యోగ సమస్యల మీద చర్చించడానికి లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ సంఘాలతో చర్చలకు అవకాశం ఇవ్వడమే కాకుండా వారి యొక్క న్యాయమైన డిమాండ్లను అమలు పరచాలని డిమాండ్ చేశారు. అక్రమ



అరెస్టును బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష, సెక్రెటరీ జనరల్ సందుల భాస్కర్ గౌడ్‌లు ఖండించారు. సంఘీభావం తెలిపిన వారిలో రాజాపేట పట్టణ అధ్యక్షులు బెదిదె వీరేశం, నరసాపురం మాజీ సర్పంచ్ బొంగోని ఉప్పలయ్య గౌడ్, కొండేటి చెరువు మాజీ సర్పంచ్ చెరుకు కనకయ్య తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

తుర్కపల్లి ప్రభాతవార్త:

బీజేవైఎం నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పండు యాదవ్ అన్నారు. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి అబ్దుల్లాపూర్ మెట్టు పర్యటనకు వెళుతుండడంతో అడ్డుకుంటామని తెలిసి బీజేవైఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 200 రోజులు అయినప్పటికీ ఎలాంటి హామీలు నెరవేర్చలేదని, ఎక్కడ పర్యటించాలన్న భయంతో ముందస్తు అరెస్టులు చేసి పర్యటించే దౌర్భాగ్యస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బానోతు శ్రీకాంత్, బీజేపీ



మండలాధికార ప్రతినిధి కందుకూరి వేణు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు భోగీకర్ శ్రీను, మండల కార్యవర్గ సభ్యులు భోయిని కృష్ణ, బోయిని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో బోనాల జాతర

### -పోచమ్మ, మైసమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ఆషాడ మాసం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆనవాయితీ ప్రకారం ప్రధమంగా పోచమ్మ తల్లికి బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం రైతు బజార్‌లోని మైసమ్మ తల్లికి ఘనంగా బోనాలతో నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మమిళలు పెద్ద ఎత్తు బోనాలతో, శివశక్తుల పూనకాలతో, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ, మైసమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని పోచమ్మ, మైసమ్మ దేవతలను



దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఎమ్మెల్యే కుంభంకు స్వాగతం పలికి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## పీర్ల పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట పట్టణంలోని కొత్త గుండ్ల పల్లి, బీసీ కాలనీలో మొహారం(పీర్ల) పండుగ సంబరాల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టి అస్సయ్ దులో అంటూ అందరితో కలిసి ఆడారు. మొహారం పండుగ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ వేడుకల్లో కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి పట్టణ కానంరగెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ కొడుకు కూర శివ ప్రసాద్ మరణించిన విషయం తెలియడంతో భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శానిటేషన్ పనులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పేరుపోయిన చెత్త చెదారంను మున్సిపల్ కార్మికుల చేత శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం క్రీడాకారులు, వాకర్స్ల కోసం జూనియర్ కళాశాల మైదానంను కార్మికులచే శుభ్రం చేయిస్తామన్నారు. కళాశాల మైదాంనలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. త్వరలోనే కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని తెలిపారు.. క్రీడాకారులు కోళ్ల గంగాధర్, వెలిగి సురేందర్, నాగార శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



గ్రూప్ 2, గ్రూప్ 3, డీఎస్సీ పోస్టులను పెంచి నూతన నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరుద్యోగులు చేసినటువంటి ధర్నాకు మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంఠ గౌడ్ మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా యువ మోర్చా నిరంతరం నిరుద్యోగులకు మద్దతుగా కార్యక్రమాలు చేస్తున్నామని, ఆదివారం ఛలో హైదరాబాద్ కార్యక్రమం ఉండడంతో ఉదయం నాలుగు గంటలకే ఇంట్లో ఉండగానే ముందస్తు అరెస్టులు చేయడంతో మండలాలలో కార్యకర్తలను నిర్భంధించడం వల్ల ఉద్యమాన్ని ఆపలేరని, ఇప్పటికైనా నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని భారతీయ జనతా యువమోర్చా నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా నిరంతరం ఉద్యమాలు చేస్తుందని పిలుపునిచ్చారు. అరెస్టు అయిన వారిలో యువ మోర్చా భువనగిరి మండల అధ్యక్షుడు దూసరి శ్రీకాంత్ గౌడ్, జిల్లా నాయకులు గజ్జి నరేష్, మండల ఉపాధ్యక్షులు ఎర్రబోయిన జ్ఞానేశ్వర్ ఉన్నారు.

## చిన్నేరు వాగు బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని నందనం సిరివేణి కుంట గ్రామాల మధ్య గల చెన్నేరు వాగు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించి మాట్లాడుతూ.. సంవత్సర కాలం నుండి పనులు నత్తనడక నడుస్తుండడంతో రైతులకు, ప్రయాణికులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వర్షాలు పడి వాగులోకి నీళ్లు వస్తే రాకపోకలు పూర్తిగా బంద్ అవుతాయని, రైతుల ఇబ్బందులు గమనించి భువనగిరి ఎమ్మెల్చే చొరవ తీసుకొని బ్రిడ్జి పనులు పున: ప్రారంభించి, అధికారులచే త్వరితగతిన పూర్తి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి మల్లేశం, ఎల్లంల వెంకటేశం, జిట్టా అంజిరెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, కొల్లూరి సిద్దు రాజు, రైతులు పాల్గొన్నారు.

# ముక్కంటి ఆశయాలను సాధిస్తాం

*గరిడేపల్లి, జూలై 14 ప్రభాతవార్త*

ప్రజాసమస్యలకోసం పోరాటం చేసి అసువులు బాసిన అమరుల ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య పిలుపునిచ్చారు. మండలంలోని వెలిదండ గ్రామంలో ఆదివారం జరిగిన వీసాల ముక్కంటి సంతాపసభలో ఆయన పాల్గొనిన మాట్లాడారు. ముక్కంటి చిన్ననాటి నుంచే విప్లవ రాజకీయాలను పునికిపుచ్చుకున్నారని తెలిపారు. తాను నమ్మిన సిద్ధాంతం, పార్టీ కోసం ఎన్ని నిర్బంధాలు, అడ్డంకులు వచ్చినా వెనుతిరగలేదన్నారు. పార్టీపై ఎన్ని దాడులు జరిగినా క్యాడర్‌ను కాపాడుకునే విషయంలో అందరికంటే ముందుండేవారని తెలిపారు. నమ్మిన సిద్ధాంతంకోసం, పేద ప్రజల సమస్యల పరిష్కారంకోసం నిరంతరం పోరాడిన అమరుల ఆశయాలను సాధించాలని ఆయన కోరారు. మేకల కనకారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కమళ్ల నవీన్, జిల్లా కమిటి సభ్యులు కామళ్ల శ్రీను, అరుణోదయ జిల్లా




నాయకులు గండు నాగేశ్వర్‌రావు, నాయకులు చనగాని పర్వతాలు, జిలకర ముత్తయ్య, మలేష్, చింతమళ్ల అంజయ్య, నగేష్, ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు వల్లపుదాసు నరేష్, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ నాయకురాలు వల్లపుదాసు సంతోష, సువార్త వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*గరిడేపల్లి, జూలై 14 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 2005 - 2006 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఒకరికొకరు కుటుంబాల బాగోగులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి అల్లరి పనులను గుర్తుచేసుకున్నారు. పాఠశాల మొత్తం కలియతిరిగారు. తాము చదువుకున్న పాఠశాలకు అవసరమైన అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని వారు హామి ఇచ్చారు. అనంతరం వారికి బోధించిన ఉపాధ్యాయులైన హెడ్మాస్టర్ అమృతారెడ్డి, ధనమ్మ,శ్రీనివాసు, సత్యనారాయణరెడ్డి, ప్రభాకర్, సైదిరెడ్డి, ఆంజనేయశర్మ, శ్రీరాంరెడ్డితో పాటు ప్రస్తుత హెడ్మాస్టర్ రవీందర్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గడ్డిపల్లిలో..

మండలంలోని గడ్డపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 - 2001 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 24సంవత్సరాల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుకున్న సమయంలో మధుర



జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. విందు వినోదాలతో పూర్వ విద్యార్థులు సాయంత్రం వరకు సరదాగా గడిపారు. అప్పటి ఉపాధ్యాయులైన రమేష్, శ్రీనివాసరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, వీరారెడ్డి, అనంతయ్య,మధు, బుచ్చిరెడ్డిలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీ వేతనం రూ.700లకు పెంచాలి

## - వ్య.కా.సం.నేత ధనుంజయనాయుడు

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 14 ప్రభాతవార్త*

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించడంతోపాటు రోజు కూలీ వేతనం రూ.700ఇవ్వాలని తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన హుజూర్‌నగర్ సిపిఐ కారా ్యలయం అనుమాల లింగయ్య భవన్‌లో మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని, కేంద్ర ప్రభుత ్వం చేస్తున్న ఈ కుట్రను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సాగనివ్వబోదని అన్నారు. దేశ ంలో మహాత్మా గాంధీ గ్రామీ ణ ఉపాధి పథకంలో కూలీ వేతనం హర్యానా రాష్ట్రంలో రూ.312లు ఉండగా తెల ంగాణలో మాత్రం కేవలం రూ. 172లు మాత్రమే ఇస్తు న్నారని ఆవే దన వ్యక్తం చేశారు. దేశవ్యాప ్తంగా పెం డింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, 60 ఏళ్ల నిండిన ఉపాధి కూలీలకు నెలకు రూ.6 వేలు చొప్పున పింఛన్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు.



# చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులకు ఘన సన్మానం

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 14 ప్రభాతవార్త*



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, చిట్యాల చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల రామచం ద్రయ ్యకు ముని మనవడు చిట్యాల సంపత్‌కు, ముని మనవరాలుచిట్యాల శ్వేతకు జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలో ఘనంగా సన్మాన కార్యక్రమం చేశారు. ఆదివారం పట్టణంలోని బిసి భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు వీరవనిత చాకలి ఐలమ్మను పొగిడి ఆమె త్యాగాలను గుర్తు తెచ్చుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, బిసి మహిళ నాయకురాలు చీకూరి లీలావతి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నర్సింహాచారి, పట్టణ కార్యదర్శి బండి నాగేశ్వరరావు, రాళ్లబండి రామారావు, కొట్టు శేఖర్, మేకల సైదయ్య, పుప్పాల రవికుమార్, కొండా లింగారావు, కర్నె కృష్ణ, ఎరబోలు వెంకటరమణ, బ్రహ్మాచారి, పారెల్లి నరసింహారావు, క్రాంతి, బెల్లంకొండ రామజోగి, కె.శ్రీను, సైదులు, హసన్‌మియా, రెడితి వెంకయ్య, కంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# నాటి విద్యార్థుల మేటి కలయిక

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 14 ప్రభాతవార్త*



నాడు కలిసి చదువుకున్న విద్యార్థులంతా నేడు ఒక్కటై ఒకరినొకరు పలకరించుకొని సంతోషాలను పంచుకున్న సంఘటన ఎన్ఎస్పీ క్యాంప్ ఉన్నత పాఠశాల వేదికైంది. ఆదివారం ఈ పాఠశాలలో 1987- 1992 వరకు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులంతా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఒకచోట సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులను ప్రత్యేకంగా సన్మానించి కాసేపు ఆడి పాడి సంతోషంగా గడిపి ఒకరి యోగ క్షేమాలు మరొకరు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు ముడుంబై రామకృష్ణమాచార్యులు, ధూళిపాల అనంతరామశర్మ, ఓరుగంటి నర్సయ్య,విష్ణుదాస్యం యతిపతిరావు, పిఈటి మంగయ్య, వాసిరెడ్డి అన్నపూర్ణతోపాటు పూర్వ విద్యార్థులు వేల్పుల మోహన్‌రావు, చంద్రగిరి శ్రీనివాస్, చిట్టిపాక ఫణీందర్,పండ్ల హుస్సేన్, దేవిశెట్టి రవి, చోలేటి శ్రీనివాస్, పిల్లి మరియదాసు, మీసాల శరత్, ముశం రవికుమార్, రాంబాబు, వెంకన్న, మామిడి రాజు, చల్లా రాజశేఖర్‌రెడ్డి, జానకిరాములు, యల్లారెడ్డి, ఊసా నర్సింహారావు, చిలకరాజు అంజయ్య, ఎం.ఎ.ఖదీర్, నర్సింహారావు, అర్వపల్లి, రవికిరణ్, ఎస్‌కె.మీరా, ఇతర మి త్ర బృ ందం పాల్గొన్నారు.

# పెంచికల్‌దిన్నలో పీర్ల ఊరేగింపు

*నేరేడుచర్ల జూలై 14 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో ఈనెల 17న మొహర్రం పండుగ సందర్భంగా ఆదివారం పీర్ల ఊరేగింపు నిర్వహించారు. పీర్లను అందంగా అలంకరించి వాటిని పీర్ల చావిడిలోకి చేర్చి గ్రామంలో వీధి వీధినా డప్పు చప్పుళ్లతో ఊరేగింపు నిర్వహిస్తున్నారు. అనంతరం 17న మొహర్రం పండుగరోజు ఈ పీర్ల ఊరేగింపు ఉత ్సవాన్ని పూర్తి చేస్తారు. పీర్ల ఊరేగింపు సందర్భంగా గ్రామంలో వీధులు కోలాహలంగా కనిపించాయి.

# శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు జూలై 14 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేతశ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, సూర్య నమసా ్కరములు, హారతులు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో నరిగిరినాదుని రంగభట్టరాచార్యులు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇండ్లు ఇండ్ల స్థలాల కొరకు పోరాటాలకు సిద్ధం కావాలి



**కొండమల్లేపల్లి, జూలై 14 ప్రభాతవార్త:**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మల్లేల గట్టు కాలనీలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాల నుండి ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని పేదలు అనేక సార్లు అధికారులకు వినతిపత్రం అందజేసిన ఫలితం లేకుండా పోయిందని చివరికి ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొన్న అప్పటి ప్రభుత్వం గుడిసెలు తొలగించి అక్రమ కేసులు పెట్టి హరితాహారం పేరుతో మొక్కలు పెటి ట భయభ్రాంతులకు గురి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ రాజ్యంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణ కొరకు ఐదు లక్షలు ఇస్తామని హామీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ఆశాజీవులుగా చేస్తున్నారు. తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల పోరాటానికి సిద్ధమవుతారని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సువాసిని, నాగమ్మ, గిరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాల పండుగ

**తుంగతుర్తి, జూలై 14 ప్రభాతవార్త:**
తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బట్టుగూడ ముత్యాలమ్మ తల్లికి ఆదివారం బోనాల పండుగను మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి ఒక్క పొద్దు ఉన్న మహిళలు నియమనిష్టలతో ముత్యాలమ్మ తల్లికి బోనం వండి పసుపు కుంకుమలతో ఆలకరించి పూలు, వేపాకుల దండలను వేసి బోనం ఎత్తుకొని గుంపులు, గుంపులుగా శివ సత్తుల పూనకాలతో ఆటపాటలతో బోనాలను అమ్మవార్లకు సమర్పించారు. మహిళలు వెంట తీసుకొని వచ్చిన చీర సారెలను అమ్మవారి ముందు ఉంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. వర్ష కాలంలో కుటుంబం అంతా



అయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు తెలిపారు. గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ నృత్యాలు చేస్తూ సంతోషంగా డప్పుచప్పులతో బోనాల పండుగను నిర్వహించారు.

# భగవాన్‌నాయక్ సేవలు అమూల్యమైనవి

**తిరుమలగిరి (సాగర్), జూలై 13, ప్రభాతవార్త:**
తిరుమలగిరి (సాగర్) ప్రాంత ప్రజలకు ఎంపీపీ భగవాన్‌నాయక్ ఐదేళ్లకాలంలో అమూల్యమైన సేవలు అందించారని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ అన్నారు. అదివారం నాయకునితండా ఎంపీటీసీ పరిధిలోని తిరుమలగిరి (సాగర్) మండల ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్ పదవీవిరమణ సందర్భంగా అయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మునినాయక్ మాట్లాడుతూ ఎంపీపీ భగవాన్‌నాయక్ ఐదేళ్లకాలంలో ప్రజలకు అనేక రకాలుగా సేవలు అందించడం అభినందనీయమన్నారు. పదవి లేకపోయినా నిరంతరం వారి సమస్య పట్ల స్పందించి సహాయ సహకారాలు అందజేస్తే తిరిగి వచ్చే ఎన్నికల్లో ప్రజలు అదరిస్తారని అన్నారు. పదవులు శాశ్వతం కాదని, పదవికి విరమణ ఉండొచ్చు కానీ, సమాజ సేవకు విరమణ ఉండదని అన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి (సాగర్) మండల నాయకులు, మాజీ ఎంపీటీసీలు రమావత్ బీలునాయక్, హచ్చునాయక్,



బిచ్చాలునాయక్, రంగసాయి, పాండునాయక్, జవహార్‌నాయక్, అమృతనాయక్, దోతుల శ్రీను, లచ్చునాయక్, స్వామినాయక్, మోతి నాయక్, కొండనాయక్, సక్రునాయక్, బిచ్చునాయక్, హనుమానాయక్, దశరథ, రమేష్‌నాయక్, శ్రీనునాయక్, దేవుజానాయక్, హరినాయక్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12 సంవత్సరంలో చదివిన 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని జెఎం ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల నాటి, ప్రస్తుత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు దేవి పూర్ణిమ సంధ్యారాణి, ప్రియాంక, కవిత, రష్మిత, కళ్యాణి, సుమలత, భాగ్య, జ్యోతి, విజయ, మౌనిక, వనిత, సాయిని, వినోద్ చారి, అనిల్, ప్రవీణ్, భాస్కర్, వినోద్, మహేందర్, మధు, దేవేందర్, శివశంకర్, రాకేష్, బాబు, శేఖర్, దిలీప్, సాధిక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# విఠల నామ స్థూపం నిర్మాణం కోసం మేము సైతం అంటున్న రాజాపేట శాఖ

**రాజాపేట ప్రభాతవార్త:**



విఠల నామ స్తూపం కోసం మేము సైతం అంటూ రాజాపేట శాఖ జెండా చేత బూని చందా పుస్తకాన్ని ఆదివారం అందుకున్నారు. అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పంతులు చేతుల మీదుగా మర్కుకు ఆశ్రమంలో రాజాపేట శాఖ స్థూపం నిర్మాణంలో భాగస్వామ్యం అవుతామంటూ ఇటుకలు రాయించడం కోసం రసీదు బుక్కు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజాపేట భగవత్సేవా సమాజం శాఖ వారిని అదరాశి పల్లి శ్రీధర శర్మ పంతులు అభినందించారు. రాజాపేట శాఖను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, బల్ల దామోదర్, మార్త జగదీశ్వర్, ఆడెపు శేఖర్, బిర్రు శ్రీనివాసులు, గంగిశెట్టి రాజు, పెద్ది సంతోష్, ఇమ్మడి శ్రీనివాసులు, బెజగం నాగభూషణం, సకినాల చిరంజీవులు, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు.

## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# మృతుని కుటుంబానికి నక్కిర్త కనకరాజు ఆర్థిక సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన చామకూర వెంకటేశం ఇటీవల మృతి చెందగా ఆదివారం కుటుంబాన్ని పరామర్శించిన దాత నక్కిర్త కనకరాజు రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి మానసిక స్థైర్యాన్ని అందించారు. గ్రామంలోని పలువురు పెద్దలు, కుటుంబ సభ్యులు నక్కిర్త కనకరాజుకు కృతజ్ఞతలు చెప్పారు.

# చల్లూరులో ప్రజా సేవా సమితి సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన జమాల్ పురం శంకర్ ఇటీవల చనిపోగా కుటుంబాన్ని ప్రజాసేవ సమితి సభ్యులు ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా ప్రజాసేవ సమితి ఉపాధ్యక్షులు బైకని వీరప్ప మాట్లాడుతూ.. చిన్న వయసులోనే శంకరు మృతి చెందడం చాలా విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు గౌడ్, గణపురం శ్రీకాంత్, గుజ్జుక వెంకటేశం, బితోజి బ్రహ్మాచారి, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజా సేవా సమితి బృందానికి మృతుడి కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

# స్వీపర్లకు చీరలు పంచిన లక్ష్మయ్య

**తిరుమలగిరి ప్రభాతవార్త:**
తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెసన పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి లక్ష్మయ్య వ్యవసాయ మార్కెట్‌లో పనిచేసే 23 మంది స్వీపర్లకు ఆదివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామేలు ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోని ప్రజలకు సేవ చేయాలని కోరారు.



# శిథిలం భవనాల్లో జరపదిలం

**పాత భవనాలతో పొంచి ఉన్న ప్రమాదం**

**టిఎస్‌బి పాస్ అనుమతులు ఒకలా, నిర్మాణాలు మరోలా..**

**పట్టించుకోని బల్దియా అధికారులు**

**సమావేశాలకే కమిషనర్ ఆదేశాలు పరిమితం**

*పోచమ్మ మైదాన్, జులై 14, ప్రభాతవార్త*

వరంగల్ నగరంలో పూర్తి శిథిలావస్థకు చేరి 80 ఏండ్లకు పైబడిన భవనాలు 12, 18, 24, 25, 28, 35 డివిజన్లతో పాటు నగరంలోని పలు డివిజన్ల పరిధిలో ప్రమాదకరంగా నివాస స్థలాలు శిథిలావస్థకు చేరు



కున్నాయి. నిత్యం వేలాది మందితో రద్దీగా ఉండే వరంగల్ మండి బజార్ చౌరస్తా మీదుగా స్టేషన్ రోడ్డు వరకు ప్రధాన రహదారి గుండా ఉన్న వాణిజ్య వ్యాపార సముదాయ భవనాలు ఎక్కువగానే శిథిలావస్థకు చేరు కున్నాయి. ప్రతిఏటా వర్షాకాలంలో బల్దియా ఏసిపి స్థాయి అధికారుల సమా వేశాల్లో పాల్గొని కమిషనర్, ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతర్ చేయడంతో పాటు కనీసం నగరంలో శిథిలావస్థకు చేరిన భవనాలను పై అధి కారుల ఆదేశాల మేరకు పర్యవేక్షించకపోవడం యాజమానులకు సరైన అవ గాహన కల్పించకపోవడం వారికి పరిపాటిగా మారింది. అంతేకాకుండా సమావేశాల అనంతరం కిందిస్థాయి సిబ్బందికి నోటీసులు జారీ చేయాలని హెచ్చరిక స్టిక్కర్లు అంటించాలని హుకుం జారీ చేయడం మాత్రమే వారి విధి నిర్వహణ పనితీరుకు నిదర్శనం. స్థానికంగా యాజమానుల నుంచి సిబ్బందికి



సమస్యలు ఎదురైతే ఆ సమస్య వినడానికి కూడా వారు ఇష్టపడరని బల్దియాలో బహిరంగ గుసగుసలు విన బడు తున్నాయి. నగరంలో పట్టణ ప్రణాళికలో అధికారుల పర్యవేక్షణ లేక పోవడం, సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులతో చేయి కలిపి వారి అండ దండలతో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు జోరుగా సాగు తున్నాయి. టిఎస్బీపాస్ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న చేపట్టిన నిర్మాణాలపై ప్రజావాణిలో గాని పైఅధికారికి నేరుగా ఫిర్యాదులు చేసిన కొంతమంది ఎసిపిలు స్పందించక పోగా బాధితులతో వెటకారంగా మాట్లాడుతున్నారని పై అధికారులు చెప్పినా కనీసం ఫోను కూడా లిప్టు చేయని పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు వాపోతున్నారు.

**ఉన్నతాధికారులు ఆదేశాలు బేఖాతర్**

బల్దియాలో పట్టణ ప్రణాళికలో ఉన్న పైఅధికారి ఆదేశాలను తాము పట్టించకోమన్నట్టుగా ఏసిపిలు వ్యవహరిస్తున్నారు. కోర్టు ఆదేశాలున్న బాధితులు ఆర్జీలతో పదేపదే ప్రజావాణిని ఆశ్రయిస్తున్న అక్రమ నిర్మాణాలు, బాధితుల ఫిర్యాదుల పరిగణనలోకి తీసుకుని కూల్చేయాలని కమిషనర్, ఉన్నతాధికారులు ఆదేశించినా కొన్ని చోట్ల కొంతమంది ఏసిపిలు పట్టించుకోవడం లేదని బాధితులతో పాటు సిబ్బంది ఆరోపిస్తున్నారు. దీంతో నగరంలో సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతూ నగరాభివృద్ధి ఆటంకం, బల్దియా ఆదాయానికి గండి పడడం ఆనవాయితీగా వస్తోంది. దీనిపై కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకుని విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# రైతులకు న్యాయం చేయడమే నా లక్ష్యం

**ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి**

*హన్మకొండ ఎడ్యుకేషన్, జులై 14, ప్రభాతవార్త :*

రాష్ట్రంలోని రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేయడమే తన లక్ష్య మని ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన జంగా రాఘవా రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జంగా మాట్లాడారు. ఈసందర్భగా రాష్ట్ర రైతన్నలకు, రైతు కూలీలకు, ప్రజలకు వందనాలు, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు హారతులు పట్టి జేజేలు పలికి ఆశీర్వదించారని ఆనందం వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రైతన్నకు



అండా ఇందిరమ్మ రాజ్యం వచ్చి ఏడు నెలల ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రైతు సంక్షేమ ప్రభుత్వంగా అడుగులు వేస్తున్న సందర్భంగా మన కనుల ముందు వుందని రాష్ట్ర రైతాంగానికి అండగా నిలబడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు రాష్ట్ర ఆయిల్ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు ఇచ్చారని ఆయన నమ్మకాన్ని వమ్ము చేయనని హామీ ఇచ్చారు. ఇది దేశానికి అన్న పెట్టే రైతన్నల రుణం తీర్చుకునేందుకు రైతు బిడ్డగా నాకు ఒక మంచి అవకాశం అని నేను సంతోషిస్తున్నాను. అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గతంలో డిసీసీబీ బ్యాంక్ ఛైర్మన్‌గా ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగానికి ఏ విదంగా మేలు చేసానో మీ అందరి కనుల ముందుంది. అభివృద్ధి జరగడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. దేశానికి వెన్నుముఖ రైతన్న ఆ రైతన్న పండించిన పంట ఆ పంటకు కనీస మద్దుతు ధర రైతన్నకు భరోసా అంటే వ్యవ సాయం బాగుపడినపుడే రైతన్న సంతోషంగా వుంటాడు. రాష్ట్రంలో ప్యాడి ఎక్కువగా వస్తున్నది. ఆయిల్‌ఫామ్ సాగుకు అను కూలమైన తెలంగాణ భూములు వాతావరణం అను కులం కాబట్టి ఆయిల్ ఫామ్‌ను సాగు చేయడం రైతుకు మేలు అయ్యే అవకాశం వుంది. రాష్ట్రంలో 12 లక్షల హెక్టార్లలో (30 లక్షల ఎకరాల్లో) ఆయిల్ ఫామ్‌లను సాగు చేయడం రాష్ట్ర ఆయల్ ఫెడ్ కార్పొరేషన్ లక్ష్యంగా పెట్టుకుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతాంగానికి ఆయిల్ ఫాం సాగుపై చైతన్యం తీసుకురావాలని కూడా నిర్ణయం తీసుకున్నాము దానిలో భాగంగా రేపటి నుంచే క్షేత్ర స్థాయి పర్యటనకు వెళుతున్న అందులో భాగంగా మొదట జనగామ జిల్లా నర్మెట్ట ఏరియాలో వున్న ఆయిల్ ఫాం సాగు ఫ్యాక్టరీల పనితీరుపై తొలి పర్యటన వుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిఎం ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# హలో..హలో...కిలో... కిలో...

**జీవీమాల్‌లో ఆషాడం కేజీ సేల్‌కు యమ క్రేజ్...**

**ఆడవారికే కాదు, మగవారి కోసం కూడా కేజీ సేల్స్**

**కొనుగోలు చేసేందుకు బారులు తీరుతున్న ప్రజలు**

*నర్సంపేట, జూలై 14 - ప్రభాతవార్త:*

ఆషాడం కేజీ సేల్ సందడి మొదలైంది... మన నర్సంపేటలోని జీవీమాల్‌లో ఆషాడం కేజీ సేల్‌కు యమ క్రేజ్ పెరుగుతోంది. 'అందరూ హలో...హలో.. కిలో... కిలో...' అంటూ పరుగులు తీస్తున్నారు. ఆషాడమాసంలో ఆడవారి కోసం మాత్రమే కేజీ సేల్స్ పెట్టడం మనం ఇప్పటి వరకు చూస్తున్నాం.. వింటున్నాం... కానీ జీవి మాల్ సరికొత్తగా, ఎవరూ ఇప్పటి వరకు సాహసించని రీతిలో మగవారి కోసం కూడా కేజీ సేల్‌ను ప్రవేశపెట్టింది. దీంతో కుటుంబ సమేతంగా షాపింగ్‌మాల్‌కు వచ్చి దుస్తులు కొనుగోలు చేసుకుంటున్నారు. ఒకటా రెండా వందల రకాల వెరైటీలు, వందల రకాల కలర్స్, డిజైన్లు... అసలు ఏది కొనాలో కూడా అర్థంకాక తికమకపడుతున్నామని కొనుగోలు దారులు చెప్తున్నారు. గంటల తరబడి షాపింగ్‌మాల్‌లో ఉన్నా కానీ చుట్టూ ఉన్న డిజైన్లు, కలర్స్, వెరైటీలను చూసి మతి పోతు ఒదని, పెద్ద పెద్ద పట్ట ణాలు, మహానగరాల్లో ఉండే డిజైన్లను సైతం తమకోసం తెప్పించి కేజీ సేల్స్‌గా విక్ర యించడం బాగుం దని జీవీ మాల్ యాజ మాన్యాన్ని ప్రతీ ఒక్కరూ అభినందించక తప్పడం లేదు. షాపింగ్‌మాల్‌కు వచ్చే వారికి




ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ఉండేందుకు యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. కేజీసేల్స్ కావడంతో అది కూడా ఆషాడ మాసం కావడంతో అందరూ జీవీ మాల్‌వైపు అడుగులు వేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యతతో కూడిన దుస్తులు అందిస్తుండటంతో అందరి మనస్సులు దోచు కుంటోంది మన జీవిమాల్...




## జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి

*పోచమ్మ మైదాన్, జులై 14, ప్రభాతవార్త*



తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టిఎస్‌జెయూ) అఫిలియేటెడ్ టు నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా (ఎన్‌యుజె ఐ) వరంగల్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఆదివారం వరంగల్‌కు విచ్చేసిన (ఎన్‌యుజెఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగోని పురుషోత్తం, టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, కోశాధికారి నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం చేయడమే లక్ష్యంగా యూనియన్ పోరాటం కొనసాగిస్తుందన్నారు. దీని కోసం యూనియన్ సభ్యులంతా సమన్వయంతో పని చేయాలని సూచి ంచారు. అనంతరం ఇటీవల వరంగల్‌లో ఏర్పాటు అయిన నూతన కమిటీ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌యుజె ఐ నూతన అధ్యక్షులు రాజన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు


**జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

*పోచమ్మ మైదాన్, జులై 14, ప్రభాతవార్త*

జులై 15 సోమవారం జిడబ్ల్యుఎంసి కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్టు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చేందుకు జిడబ్ల్యుఎంసి కార్యాలయానికి రావద్దని కమిషనర్ ప్రజలను కోరారు.

## భీమునిపాదం వద్ద భలే సందడి

*గూడూరు, జూలై 14, ప్రభాతవార్త*



మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ శివారు అటవీ ప్రాంతంలోని భీమునిపాదం జలపాతం అందాలను తిలకించి ఆనందించేందుకు సందర్శకులు పెద్దమొత్తంలో తరలిరావడంతో ఆదివారం ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. చల్లని వాతావరణం దానికి తోడు ఆదివారం సెలవు కావడంతో వివిధ ప్రాంతాల నుండి కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాల్లో సందర్శకులు తరలివచ్చారు. పచ్చదనం పరచుకున్న భీమునిపాదం ప్రాంతాన్ని సందర్శించేందుకు నెల రోజుల నుండి సందర్శకులు ఈ బాట పడుతూనే ఉన్నారు. భారీ వర్షాలు లేని కారణంగా జలపాతం ఉధృతి అంతగా లేకపోయినప్పటికీ అక్కడికి తరలి వస్తున్న సందర్శకుల సంఖ్య మాత్రం రోజురోజుకి పెరుగుతూనే ఉంది. ఆ సంఖ్య కాస్తా ఆదివారం మరింత పెరిగింది. ఆరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు సందర్శకులు వస్తూపోతునే ఉన్నారు. జలపాతం వద్దకు చేరుకొని కేరింతలు కొడుతూ దాని కింద స్నానాలు చేసి, ఫోటోలు దిగి కొద్ది సేపు అక్కడే సరదాగా గడిపారు. కొంతమంది వంటలు చేసుకోగా మరికొంతమంది తమ వెంట తెచ్చుకున్న ఆహారపదార్థాలను ప్రకృతి అందాల మధ్య ఆరగించి వెళ్లిపోయారు.

## బొగతవద్ద పర్యాటకుల సందడి

*వాజేడు, జూలై 14, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని బొగత జలపాతానికి పర్యాటకులు తండోప తండాలుగా విచ్చేసి బొగత అందాలను వీక్షించారు. ఆదివారం సెలవుదినం కావడంతో రాష్ట్రాల నలు మూలల నుండే కాకుండా ఛత్తీష్‌ఘడ్, మహరాష్ట్రల నుండి కూడా పర్యాటకులు బొగత జలపాతానికి వచ్చి బొగత ఆందాలను ఆస్వాదించారు. తెలంగాణ నయాగారల పేరు పొందిన బొగత జలపాతం జూలై మాసం నుండి అక్టోబర్ వరకు పర్యాటకులకు సందడిగా ఉంటుంది.

# డ్రగ్స్ దరిచేరకుండా కార్యాచరణ

**-పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌లు**

**-విద్యాసంస్థల్లో మోరల్ పోలీసింగ్ వ్యవస్థ**

**-డ్రగ్స్ నిర్మూలనలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల భాగస్వామ్యం**

**-ప్రణాళికను సిద్ధం చేస్తున్న పోలీస్ శాఖ**




**ప్రభాతవార్త, సూర్యాపేట:**

దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది. దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు, నైపుణ్యాలు, తెలివితేటలు అవసరం. శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశం అభివృద్ధి పథంలో సాగుతుంది. రాబోయే రోజుల్లో దేశం అన్ని రంగాలలో అగ్రభాగాన నిలవాలంటే నేటి యువత విజ్ఞానము, నైపుణ్యాలు ఎంతైనా అవసరం. ప్రస్తుతము దేశం శాస్త్ర, సాంకేతిక రంగాలలో పరిగెడుతుందంటే యువత పాత్ర ఎంతగానో ఉంది. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని అనుకున్న లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో నేటి యువత కృషి చేయాల్సిన అవసరం ఉంది. దేశంలోని అన్ని రంగాలలో యువత భాగస్వామ్యం అవసరం. వారి భాగస్వామ్యంతోనే దేశ అభివృద్ధి జరుగుతుంది. ఈ నేపథ్యంలో దేశ భవిష్యత్తుకు అవసరమైన యువత డ్రగ్స్‌కు బానిసలు అవుతుంటే చూస్తు ఉండలేని పరిస్థితి. మంచి భవిష్యత్తు ఉన్న యువత పెడదారులు తొక్కుతుంటే, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడం ప్రతి ఒక్కరికి బాధను, తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలు నీరుగారుతున్నాయి. డ్రగ్స్‌కు బానిసలై బంగారు భవిష్యత్తును ఆదిలోనే తుంచి వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు పడుతున్న బాధ చెప్పనలవి కాకుండా ఉంది. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడంలో ప్రభుత్వము ఉక్కు పాదం మోపుతుంది. పోలీస్ శాఖను అలర్ట్ చేసి గంజాయి అక్రమ రవాణా, క్రయవిక్రయాలపై నిఘా ఉంచి నిర్మూలనా చర్యలు చేపట్టింది. దేశానికి ఉపయోగపడాల్సిన యువత పెడదారి పడుతున్న విషయాలను గుర్తించిన ప్రభుత్వము డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా అన్ని రకాల చర్యలను చేపడుతుంది. ఈ నేపథ్యంలో డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రభుత్వము మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఈ మేరకు విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. క్లబ్స్ ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా, పాఠశాలల చుట్టుపక్కల ఎవరు విక్రయించకుండా ఈ క్లబ్బులు పకడ్బందీ చర్యలు తీసుకోనున్నాయి. అంతేకాకుండా డ్రగ్స్‌పై విద్యార్థుల్లో అవగాహనను పెంపొందించనున్నారు. మత్తు పదార్థాలకు అలవాటైతే జరిగే నష్టాలను వివరించనున్నారు. బంగారు భవిష్యత్తును ఎంతగా నష్టపోతామో తద్వారా జరిగే పరిణామాలను తెలియజేయాలన్నారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి డ్రగ్స్ నిర్మూలనలో వారు నిర్వహించాల్సిన బాధ్యతలను గుర్తు చేయనున్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాల్సిన విద్యార్థులు దేశ భవిష్యత్తులో పాలుపంచుకోవలసిన యువత పెడమార్గాలను అనుసరించకుండా ఉండేందుకు ఈ క్లబ్బులు దోహదపడతాయి. పాఠశాలలు ప్రహరీ క్లబ్స్ అధ్యక్షుడిగా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యక్షుడిగా సీనియర్ ఉపాధ్యాయుడు, సభ్యులుగా 6 నుంచి 10వ తరగతి వరకు ఒక్కో తరగతిలో ఇద్దరు విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల నుంచి ఒకరు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ఒకరు ఉంటారు. ఈ క్లబ్స్ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలీస్ శాఖ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో సమన్వయం చేసుకుంటూ డ్రగ్స్ నివారణకు చర్యలు తీసుకోనున్నారు. ప్రహరీ క్లబ్లు చేపట్టాల్సిన కార్యక్రమాలపై పూర్తిస్థాయి నియమ నిబంధశనలు ఒకటి రెండు రోజుల్లో జారీ చేయనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ, పోలీస్ శాఖ కార్యచరణ ప్రణాళికను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. కార్యాచరణ పూర్తవగానే సమర్థవంతంగా అమలు చేసేలా చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు డ్రగ్స్ నిర్మూలనపై ఉక్కు పాదం మోపేందుకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే గట్టి నిఘ ఉంచి ఎక్కడికి అక్కడ మత్తు పదార్థాల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్న పోలీస్ శాఖ అధికారులు ఇక నుంచి మరింత డేగ కన్ను వేయనున్నారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఇవ్వకుండా ఎంతటి వారినైనా వదిలేయకుండా చట్టపరంగా చర్యలు తీసుకునేలా ముందుకు వెళ్ళనున్నారు. అదేవిధంగా కళాశాలలో మోరల్ పోలీసింగ్ ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలో మోరల్ పోలీసింగ్ అవసరమని భావిస్తున్నారు. కేరళ రాష్ట్రంలో ఈ విధానము అమలు జరుగుతుండడంతో తెలంగాణలో కకూడా ప్రవేశ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించింది. కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఉన్నాయి. ఎన్ఎస్ఎస్ విద్యార్థులను మోరల్ పోలీసింగ్‌కు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొనడంతో పోలీసన శాఖ అధికారులు కార్యాచరణము అమలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. పెరుగుతున్న సాంకేతిక ప్రభావము విద్యార్థులపై పడుతుంది. దీంతో భవిష్యత్తు కలిగిన విద్యార్థులు పెడ మార్గాలను అనుసరిస్తున్నారు. విద్యార్థులను మొబైల్ ఫోను వినియోగించకుండా చూస్తే కొంత మేరకు సమస్యలను పరిష్కరించుకోవచ్చని భావిస్తున్నారు. మత్తు పదార్థాల కారణంగా జరిగే నష్టాలను పాఠశాలలు, కళాశాలలో పాఠ్యాంశంగా బోధించడంతో పాటు మోరల్ పోలీసింగ నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మోరల్ పోలీసింగ్‌లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులను భాగస్వామ్యం చేయనున్నారు. వారి ద్వారా సమాచారాన్ని రాబట్టి డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకోనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలో ప్రహరీ క్లబ్స్ ఏర్పాటు చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో 162, నల్లగొండ జిల్లాలో 229, యాదాద్రి భువనగిరి జిల్లాలో 163 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రైవేటు ఉన్నత పాఠశాలలు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నాయి. వీటన్నింటిలో ప్రహరీ క్లబ్బులు ఏర్పాటు చేసి డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా పనిచేయనున్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్, డ్రిగీ కళాశాలలో మోరల్ పోలీసింగ్ అమలు చేసేందుకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఉపయోగించుకునేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. డ్రగ్స్ మహమ్మారిని తుద ముట్టించేందుకు ప్రభుత్వము మరో అడుగు ముందుకేసి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**-నల్లమోతు భాస్కర్‌రావు**

**మాడ్గులపల్లి,జూలై 14, ప్రభాతవార్త :**

మండలంలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన తిరుగుడు వెంకన్న యాదవ్ ఈ నెల 12న సూర్యాపేట జిల్లా కుసుమ వారిగూడెం సమీపంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందాడు. స్థానిక పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతూ భాస్కరరావు మృతుని కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాపరిషత్ కో.ఆప్షన్ మెంబర్ మహమ్మద్, మోసిన్ అలీ, బీఆర్ఎష్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, సీనియర్ నాయకులు పోనుగోటి చొక్కా రావు, పోనుగోటి మోహన్‌రావు, సుధాకర్‌రావు, నాంపల్లి జగన్, చింతకాయల అంజయ్య, దిలీప్, నాంపల్లి గిరి, గుజ్జ సంపత్‌రావు, తిరుగుడు రాజేష్, కేసాని శ్రీనివాస్, సాయిలు, చిట్యాల యాకోబు, పోకల యేసురత్నం, గడ్డమీది సతీష్, గంట బుచ్చిరాములు, చింతకాయల వెంకన్న, చింతకాయల నర్సయ్య, చిట్యాల ఎల్లయ్య, కోడిరెక్క రాజేష్, తిరుగుడు హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

**-జానయ్య మృతదేహానికి నివాళులర్పించిన భాస్కర్‌రావు**

జానయ్య మృతి విషయం తెలుసుకున్న మిర్యాలగూడ తాజా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు పాములపాడు గ్రామంలో జానయ్య మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సీతాకళమ్మ ఇటీవల మృతి చెందగా మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో.ఆప్షన్ సభ్యుడు మహమ్మద్, మోసిన్ అలీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, తాజా మాజీ సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్‌రెడ్డి, చింతచెర్ల జానయ్య, చింతకాయల సైదులు, చింతచెర్ల నరేష్, కుర్రి జగన్, బంటు వెంకటేష్, గణేష్, జగన్, ఈదయ్య, బంటు రామచంద్రు, సీతాకళమ్మ కుమారుడు సీతా పంటు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

**వేములపల్లి,జూలై 14, ప్రభాతవార్త :**

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలోని ఎంవైఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన సైదులు గౌడ్, మంజుల దంపతుల కుమారుడు గోపి చందు, కూతురు సిరిల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతూ భాస్కరరావు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో.ఆప్షన్ సభ్యుడు మహమ్మద్, మోసిన్ అలీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య,నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, జేరిపోతుల రాములుగౌడ్, కట్టా మల్లేష్‌గౌడ్, సాయిని సైదులు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కుటుంబసభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

ఇటీవల కాలంలో బానోతు రాజమ్మ ఈనెల 9న అర్ధరాత్రి గుండెపోటుతో బాధపడుతు చనిపోయింది. విషయం తెలుసుకున్న బానోత్ సురేష్ వాళ్ళ స్నేహితులు మర్రికుంట తండ గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి రాజమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సురేష్‌తో కలిసి చదువుకున్నా తోటి స్నేహితులు రూ.5వేల వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శ్రీకాంత్, రెడ్డబోయిన నరేష్, టేక్య నగేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్, ఇతర దొంగతనాలు చేస్తున్న ముఠా అరెస్టు

**- వారి నుంచి 7 గ్రాముల బంగారం, యమహాబైక్, 3 సెల్‌ఫోన్ల స్వాదీనం**



**నాగార్జునసాగర్, జూలై 14, ప్రభాతవార్తః**

చైన్ స్నాచింగ్, ఇతర దొంగతనాలు చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. అదివారం నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్‌లో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు నింధితులను మీడియా ముందు ప్రవేశ పెట్టి కేసు వివరాలను వెల్లడించారు. మద్యం, ఇతర వ్యసనాలకు అలవాటు పడి హాలియాకు చెందిన ఒక మైనర్ బాలుడు, కుందాల వేణు అనే తన స్నేహితులతో కలిసి చిన్నచిన్న సెల్‌ఫోన్లు దొంగతనాలు చేసి వాటిని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహింపేటకు చెందిన గొట్టిముక్కల శ్రీనివాసచారి అనే వ్యక్తికి అమ్ముకుంటున్నారు. వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవాళ్లు, బంగారం దొంగిలించి తెస్తే ఎక్కువ డబ్బులు ఇస్తాను అని గొట్టిముక్కల శ్రీనివాసచారి చెప్పిన విధంగా హాలియా పట్టణానికి చెందిన ఒక మైనర్ బాలుడు గత నెల 25వ తేదిన తన ఇంటిలో తన అమ్మమ్మకు చెందిన సుమారు ఐదు తులాల బంగారాన్ని, అనుముల మండలం పంగవానికుంట గ్రామానికి చెందిన కుందాల వేణు అనే తన స్నేహితులతో కలిసి దొంగతనం చేసి ఇట్టి బంగారాన్ని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహింపేటకు చెందిన శ్రీను అనే వ్యక్తికి అమ్మగా అతను 60 వేల రూపాయలు ఇచ్చాడు. ఈ డబ్బులు తీసుకొని హైదరాబాద్ పారిపోయి ఎల్బీనగర్ నందు ఓయో రూమ్ తీసుకొని రెండు రోజులు తనకు వరుసకు మామ అయిన అంజన్‌కుమార్, మరొక మైనర్ బాలుడుతో కలిసి జల్సాలు చేసేవారు. అ తరువాత హైదరాబాద్‌లో రూమ్ అద్దెకు తీసుకొని అక్కడ ఉంటూ జల్సాలు చేస్తూ వీరికి వచ్చిన డబ్బులు అయిపోగా ఏదైన చైన్స్ స్నాచింగ్ చేద్దామని నిర్ణయించుకొని అంజన్‌కుమార్ ద్వారా హైదరాబాద్‌లో యమహాబైక్ కిరాయికి తీసుకొని ఈ నెల 4వ తేదిన సరూర్నగర్‌కు చెందిన మరో మైనర్ బాలుడుతో కలిసి బయలుదేరి చైన్ స్నాచింగ్ చేద్దామని ఇబ్రహింపట్నం, మాల్, కొండమల్లేపల్లి నుంచి నాగార్జునసాగర్‌కు వస్తుండగా అదే సమయంలో పెద్దవూర హైసూ క్ల్ నందు పని చేసే మెట్ల రూప టీచర్ తన స్కూటీ మీద వస్తున్న వేనకాల నుంచి వచ్చి సాగర్‌లోని నెహ్రూ పార్క్ వద్ద చైన్ స్నాచింగ్‌కు పాల్పడి వెళ్లి అక క్డ అట్టి బంగారాన్ని శ్రీను అనే వ్యక్తి ఇవ్వగా శ్రీను వారికి 20 వేల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. అ తరువాత ఇద్దరు మైనర్ బాలురు అదే బండిమీద నల్లగొండ మీదుగా హైదరాబాద్‌కు పారిపోయారు. ఇద్దరు మైనర్ బాలురు సరూర్నగర్‌కు చెందిన బాలుడు బండి నడిపాడని తెలిపారు. వారి వద్ద డబ్బులు అయిపోగా మరొక దొంగతనం చేద్దామని నిర్ణయించుకొని అదివారం నలుగురు కలిసి నాగార్జునసాగర్‌లో కలుసుకొని ఇద్దరు మైనర్ రెక్కి నిర్వహించుటకు బండిమీద వెళుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు నాగార్జునసాగర్ సీఐ బిసన్న సూచనల మేరకు విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్‌కుమార్ తన సిబ్బందితో కలిసి వాహనం తనిఖీ చేస్తుండగా నాగార్జునసాగర్‌లోని బస్టాండ్ వద్ద ఇద్దరు మైనర్ బాలురులను పట్టుకున్నారు. వారిని విచారించగా నేరాలు ఒప్పుకున్నట్లు తెలిపారు. వెంటనే వారి వద్ద నుంచి నేరం చేయుటకు ఉపయోగించిన యమహాబైకు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అ తరువాత మిగతా ఇద్దరిని కూడా బస్టాండ్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. విచారంగా వారు చేసిన నేరాలను ఒప్పుకున్నారని, అ తరువాత హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహింపేటకు చెందిన శ్రీనుని అదుపులోకి తీసుకొని విచారించి తన వద్ద నుంచి సుమారు 70గ్రాముల బంగారాన్ని రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కేసును చేధించడంతో ప్రత్యేక శ్రద్ధ చూపిన హాలియా సీఐ జనార్ధన్‌గౌడ్, హాలియా ఎస్ఐ సతీష్‌రెడ్డి, తన సిబ్బంది శ్రావణ్, శేఖర్‌లను డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రకమంలో హెడ్ కానిస్టేబుల్ గురునాథం, శంకర్‌బాబు, పీసీచారి, హోంగార్డులు రామ్మోహన్‌రావు, దౌలత్‌ఖాన్, ఉస్మాన్‌ఖాన్, ప్రభు తదితరులు ఉన్నారు.